నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
గురువారం 12, అక్టోబర్ 2023 | 16 పేజీలు



నడిగూడెం, ప్రభాతవార్త : పరిస్థితులు అనుకూలించకపోవడంతో రైతులకు వ్యవసాయం భారంగా పరిణమించింది. ప్రతి ఏటా ఏదో ఒక ప్రతిబంధకం ఏర్పడుతుండడంతో రైతులు నష్టపోతున్నారు. ఆరుగాలం కష్టించి వరి సాగు చేస్తున్నప్పటికీ ఆశించిన ఫలితం కలగడం లేదని ఆవేదన చెందుతున్నారు. పెట్టిన పెట్టుబడి కూడగా అప్పుల పాలవుతున్నారు. అప్పులు తెచ్చి వడ్డీలు చెల్లించలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి ఏటా పెట్టుబడి పెరుగుతుందే తప్ప తగ్గడం లేదు. వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోవడమే ఇందుకు కారణమని రైతులు అంటున్నారు. ఈ వానాకాలంలో జులై మాసంలో కురిసిన వర్షాలకు వరి సాగు చేశారు. ఆ తరువాత తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో సమస్యలను ఎదుర్కొన్నారు. 2 పేజీలో...

# కలిసి రాని వానాకాలం సాగు



- తెగుళ్ల బారిన వరి పైర్లు
- పెరుగుతున్న పెట్టుబడి తగ్గనున్న దిగుబడి
- మందులు పిచికారి చేసినా అదుపులోకి రాని తెగుళ్ళు

## ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కెసిఆర్ పర్యటన



ప్రభాతవార్త సూర్యాపేట: ఎన్నికల కోడ్ కూయడంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి కెసిఆర్ పర్యటన ఖరారైంది. ఈ నెల 16న భువనగిరి జిల్లా కేంద్రంలో జరిగే సభలో ముఖ్యమంత్రి పాల్గొంటారు. 26న నల్లగొండ జిల్లా మునుగోడులో జరిగే సభలో కెసిఆర్ పాల్గొని ప్రసంగించనున్నారు. ఈ నెల 29న సూర్యాపేట జిల్లా కోదాడ, తుంగతుర్తి, మధ్యాహ్నం 3 గంటలకు యాద్రాది భువనగిరి జిల్లా ఆలేరులో జరిగే సభల్లో కెసిఆర్ పాల్గొంటారు. 2 పేజీలో...

## అంతర్‌రాష్ట్ర ముఠా అరెస్టు



2లో...

## ఏకతాటిపైకి భువనగిరి కాంగ్రెస్ నేతలు..?



8లో...

# రెమ్మరెమ్మకో రాగం



- కోదాడ కమలంలో తలోదారి
- క్యాడర్ నాడి పట్టించుకోని నేతలు
- వెల్లంగి రాజుకు వెన్నుదన్నుగా శ్రేణులు

కోదాడరూరల్, ప్రభాతవార్త : కోదాడ నియోజకవర్గంలో కమలం వికసించకపోవడానికి సదరు పార్టీ నేతలే కారణమవుతున్నారు. రెమ్మ రెమ్మకో రాగంలా పార్టీ నేతలు తలో పాట పాడుతుండటంతో నేతల అనైఖ్యత ఆ పార్టీకి శాపంగా మారింది. ప్రధానంగా అభ్యర్థి ఎంపికలో సైతం నేతల నడుమ సయోధ్య కుదరకపోవడం అధిష్టానానికి తలనొప్పిగా మారింది. క్షేత్రస్థాయిలో ఓర్సు వెల్లంగి రాజుకు గట్టి పట్టు ఉన్నట్లు పార్టీ గుర్తించినప్పటికీ కొందరు నేతలు ఆయన అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ విషయంలో అధిష్టానం క్యాడర్ నాడిని పట్టి నిర్ణయం తీసుకుంటుందా? కొందరు నేతల ఒత్తిడిలకు తలొగ్గుతుందా అన్నది ఆ పార్టీలో చర్చానీయాంశంగా మారింది.

వివరాలు 2లో..

# కలిసి రాని వానాకాలం సాగు

మొదటి పేజీ తరువాయి

వరి పైర్లు ఎండిపోతుండడంతో బోర్లు, బావులు నిర్మాణం చేసి సాగునీటి సౌకర్యాన్ని కల్పించుకున్నారు. అయినప్పటికీ ఒక్కసారిగా ఉష్ణోగ్రతలు పెరగడంతో పొట్టదశలో ఉన్న వరిపైర్లు ఎండిపోయే పరిస్థితులు నెలకొన్నాయి. ప్రస్తుతం వరి పైర్లకు తెగుళ్లు సోకడంతో రైతులు నివారణ చర్యలు చేపట్టారు. బోర్లు, బావులు సాగర్ ఎడమ కాల్వ కింద సాగు చేసినా వరి పైర్లకు తెగుళ్లు సోకాయి. సుడిదోమ తాటాకు, అగ్గి తెగులు, పాముపొడ, తదితర తెగుళ్లు సోకడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వ్యవసాయశాఖ అధికారుల సూచనలు, సలహాలు తీసుకొని నివారణ చర్యలు చేపట్టారు. ఏమోతాదులో మందులను పిచికారి చేయాలో అదికారులు సూచించగా రైతులు అనుసరిస్తున్నారు. అయినప్పటికీ తెగుళ్లు అదుపులోకి రావడం లేదు. పెట్టుబడి పెరుగుతోంది. ఉష్ణోగ్రతల్లో మార్పుల ఫలితంగానే వరి పైర్లు తెగుళ్ల బారిన పడుతున్నాయి. వేలాది రూపాయలు వెచ్చించి క్రిమిసంహారక మందులను పిచికారి చేస్తున్నారు. అయినప్పటికీ తెగుళ్లు అదుపులోకి రావడం లేదని రైతులు పేర్కొంటున్నారు. ఉదయం మధ్యాహ్నం వేళల్లో ఉష్ణోగ్రతలు పెరగడం రాత్రి వేళల్లో వాతావరణం చల్లబడడం తదితర కారణాలతో వరి పైర్లకు తెగుళ్లు సోకుతున్నాయి. సెప్టెంబర్, అక్టోబర్ మాసాల్లో ఎప్పుడు ఈ రకమైన పరిస్థితులను ఎదుర్కోలేదని రైతులు అంటున్నారు. ఉష్ణోగ్రతలు పెరగడంతో పాటు ఉక్కపోత కూడా తీవ్రంగా ఉంటుంది. ఈ కారణంగానే సుడిదోమ, అగ్గి తెగుళ్లు, సోకుతున్నాయని రైతులు వాపోతున్నారు. ఒకవైపు తెగుళ్ల నివారణ చర్యలు తీసుకుంటుండగా మరోవైపు సాగర్ ఎడమ కాల్వ నీరు చివరి భూములకు అందకపోవడంతో వరి పైర్లు ఎండిపోతున్నాయని రైతులు వాపోతున్నారు. ముఖ్యంగా ఎడమ కాల్వ కింద వరి సాగు చేసిన రైతుల పరిస్థితి అధ్వానంగా తయారైంది. ఈ ఏడాది దిగుబడి తగ్గడం ఖాయమంటున్నారు. పెట్టిన పెట్టుబడి కూడా వస్తుందనే నమ్మకం లేదంటున్నారు. రైతుబంధు కింద ఆర్థిక సహాయం అందినప్పటికీ అంతకు ఎక్కువగానే పెట్టుబడి అయిందని రైతులు పేర్కొంటున్నారు. పరిస్థితులు ఆశాజనకంగా లేకపోవడంతో ఈ వానాకాలంలో ఎంతో మంది రైతులు భూములను బీళ్లుగా ఉంచారు. సాగునీటి సౌకర్యం లేని రైతులు వానాకాలం వ్యవసాయ పనులు చేపట్టలేదు. నష్టం వస్తుందని ముందుగానే భావించి వరిసాగు చేయలేదు. దీంతో యాసంగి సీజన్‌పై రైతులు కొండంత ఆశలు పెట్టుకున్నారు. పరిస్థితులు అనుకూలిస్తే యాసంగి వరిసాగు చేసేందుకు సిద్ధమవుతున్నారు. లేని పక్షంలో రెండు సీజన్లకు క్రాప్ హాలిడే ప్రకటించుకోకతప్పదు. తీవ్ర వర్షాభావ పరిస్థితులే నష్టపరిచాయంటున్నారు. పరిస్థితులు అనుకూలంగా ఉండవని భావించినట్లయితే వేల రూపాయలు పెట్టుబడి పెట్టి వరిసాగు చేయకపోయేవాళ్లమని రైతులు అంటున్నారు. అదే విధంగా పత్తి, వేరుశనగ, తదితర పంటలు కూడా ఆశాజనకంగా లేవు. వ్యవసాయశాఖ అదికారులు అంచనా వేసిన ప్రకారం ఈ వానాకాలంలో వరిసాగు చేయలేదు. వేలాది ఎకరాలు బీళ్లుగా ఉండడంతో పంట దిగుబడి కూడా తగ్గనుంది. వ్యవసాయాశాఖాధికారులు గ్రామాల్లో రైతు సదస్సులను నిర్వహించి క్షేత్ర పర్యటన చేపట్టి తెగుళ్ల నివారణకు సూచనలు, సలహాలు ఇస్తున్నారు. అధికారులు తమ వంతు ప్రయత్నం చేస్తూ రైతులకు ప్రయోజనం కలిగేలా చూస్తున్నారు. పరిస్థితులు ఏ మేరకు అనుకూలించనున్నావో వేచి చూడాలి. మరో నెల రోజుల్లో వరి పైర్లు కోయనున్నారు.

# రెమ్మరెమ్మకో రాగం

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే శాసనసభ ఎన్నికలను బీజెపి కూడా ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. కేంద్రంలో మోడీ నాయకత్వంలో అధికార పగ్గాలు చేపట్టడంతో, దేశంలోని పలు రాష్ట్రాలలో కాషాయ జెండా ఎగురవేయడంతో తెలంగాణలో కూడా అధికారం చేపట్టాలని కుతూహలంతో బిజెపి అధిష్టానం ఉంది. ఈ క్రమంలోనే పక్కా ప్రణాళికతో కార్యాచరణను రూపొందించి ముందుకు సాగుతుంది. పార్టీ అధిష్టానం, పార్టీ శ్రేణులు ఈసారి అధికారం తమదే అనే ధీమాతో ఎన్నికల కదన రంగంలోకి దూకుతుంది. ఇప్పటికే రాష్ట్రంలో అధికార పార్టీ బిఆర్ఎస్‌తో ఢీ అంటే ఢీ అంటుంది బిజెపి. మాటల యుద్ధం, ఇరు పార్టీల అగ్ర నాయకుల మధ్య నేటికి కొనసాగుతుంది. రాష్ట్రంలో కుటుంబ పాలనకు స్వస్తి పలకాలని, ప్రభుత్వ అవినీతిని బయటపెట్టి జరగబోయే ఎన్నికల్లో చరమగీతం పాడాలనే సంకల్పంతో బిజెపి దూకుడుగా వ్యవహరిస్తుంది.

### కోదాడ బిజెపి మాత్రం తొలగని అనిచ్ఛితి

కోదాడ బిజెపి ఇంకా అనిచ్ఛితి తొలగలేదు. బిజెపి అభ్యర్థి ఎవరనేది ఇంకా స్పష్టత రాకపోవడంతో గ్రామాలలో నాయకులు కార్యకర్తలలో ఆందోళన నెలకొంది. కోదాడ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థులుగా బోలిశెట్ట కృష్ణయ్య, ఒరుగంటి కిట్టు,నూకల పద్మారెడ్డి, ఓర్సు వెల్లంగి రాజు దరఖాస్తు చేసుకున్నారు. ఓర్సు వెల్లంగి రాజు వైపే పార్టీలో నాయకత్వం కార్యకర్తలు మొగ్గుచూపుతున్నప్పటికీ కొంతమంది సీనియర్లు మాత్రం ఆయన నాయకత్వం ఒప్పుకోవటం లేదు. కానీ గ్రామాలలో నాయకులు కార్యకర్తలు మాత్రం వెల్లంగి రాజు అయితేనే ప్రస్తుత అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీలకు ధీటుగా సమాధానం ఇవ్వగలరని కార్యకర్తలలో ఒక బలమైన అభిప్రాయం ఏర్పడింది. రాష్ట్రంలో బండి సంజయ్ నాయకత్వంలో బిజెపి ఎలా పుంజుకుందో అదే విధంగా కోదాడ నియోజకవర్గంలో ఓర్సు వెల్లంగి రాజు ఆధ్వర్యంలో బిజెపి పుంజుకుందని పార్టీ కార్యకర్తలు చెప్పుకుంటున్నారు. రాష్ట్ర అధ్యక్షులుగా బండి సంజయ్ ఉన్న సమయంలో వెల్లంగి రాజు మఠంపల్లి భూములు విషయంలో సైతం జైలు జీవితం గడిపి గడిపి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలలో తన ప్రత్యేకతను చాటుకున్నాడు. సీనియర్ నాయకత్వం మాత్రం రాజు నాయకత్వాన్ని ఏకీభవించడం లేదని సమాచారం...ఏది ఏమైనప్పటికి రాష్ట్రంలో ఎన్నికల హీట్ పెరిగింది. ఆయా పార్టీలు ఎన్నికల వ్యూహాలను రూపుందించుకుని ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతూ ఆధిపత్యాన్ని ప్రదర్శించి అధికారం చేజిక్కించుకోవాలనే రెట్టింపు ఉత్సాహంతో కృషి చేస్తున్నాయి. ఓటర్లు కూడా రాజకీయ పరిస్థితులు, సమీకరణలను గమనిస్తూ సమయానుకూలంగా తెలివిగా వ్యవహరించేందుకు నిర్ణయించుకున్నారు.

# ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కెసిఆర్ పర్యటన

మొదటి పేజీ తరువాయి

31న హుజూర్‌నగర్, మిర్యాలగూడ, దేవరకొండలో జరిగే బహిరంగసభల్లో కెసిఆర్ పాల్గొని ఎన్నికల ప్రచార శంఖారావం పూరించనున్నారు. ఈ మేరకు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. అధికార పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు సభల విజయవంతంపై దృష్టి సారించారు. ఎన్నికల సభల్లోనే కెసిఆర్ పార్టీ మ్యానిఫెస్టోను ప్రకటించనున్నారు. ఈసారి మ్యానిఫెస్టో అందరికీ ఆమోదయోగ్యంగా ఉండేలా ప్రజలందరు హర్షించేలా మ్యానిఫెస్టో ప్రకటిస్తారని పార్టీ శ్రేణులు అంటున్నారు. ఎన్నికల ప్రచార సభతో పార్టీ క్యాడర్‌లోజోష్ నింపేందుకు అభ్యర్థులను గెలిపించుకునేందుకు వరుసగా మూడోసారి మెజార్టీ స్థానాలను గెలుచుకొని హ్యాట్రిక్ సాధించి అధికారం చేపట్టే దిశగా ముఖ్యమంత్రి కెసిఆర్ వ్యూహాత్మకంగా ముందుకెళ్తున్నారు.

# పోలింగ్ నిర్వహణలో యంత్రాంగానికి దిశా నిర్దేశం: కలెక్టర్

- గుండాల మండలంలో కలెక్టర్ ఆకస్మిక పర్యటన
- రెవెన్యూ, ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులతో సమావేశం
- ఓటరు నమోదు, సవరణ జాబితాపై ఆరాతీత
- ఈనెల 31 వరకు నమోదు సవరణను ప్రక్రియను వినియోగించుకోవాలని పిలుపు



**గుండాల ప్రభాతవార్త :** జరగబోయే ఎలక్షన్‌లలో సంబంధిత సిబ్బంది అందుబాటులో ఉండి ఎలాంఇ లోటు పాట్లకు తావివ్వకుండా సమర్ధవంతంగా కృషి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ టీ.వినయ్‌కృష్ణరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల పోలింగ్ బూతులను పరిశీలించి రాబోయే ఎన్నికలలో ఓటర్ నమోదు, సవరణ ప్రక్రియ సవరణ సమర్థంగా నిర్వహించడంతో పాటు ఓవర్ లిస్టులో తప్పులు దొరలకుండా బిఎల్ఓ స్థాయి నుండి సంబంధిత అధికారులు మొత్తం అందుబాటులో ఉండి ఎలాంటి తప్పులు దొర్లకుండా సరి చేయాలని కోరారు. మండల కేంద్రంలో ఎలక్షన్ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫ్లయింగ్ స్క్వాడ్ పనితీరుపై సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, తహసిల్దార్ జాల కుమారి, మండల పంచాయతీ అధికారి పైళ్ల జనార్ధన్ రెడ్డి, ఆర్ఐ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నార్ను.

# అంతర్‌రాష్ట్ర ముఠా అరెస్టు

**ప్రభాతవార్త సూర్యాపేట :** నకిలీ బంగారంను అమ్ముతూ ప్రజలను మోసం చేస్తున్న ఇద్దరు అంతరాష్ట్ర ముఠా సభ్యులను అరెస్ట్ చేసినట్టు సూర్యాపేట జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ వెల్లడించారు.ఈమేరకు జిల్లా పోలీసు కార్యాలయం నందు నిర్వహించిన విలేకరుల సమావేశం నందు కేసు వివరాలను జిల్లా ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ వివరించారు. నేరస్తులైన మహారాష్ట్రకు చెందిన ధరంచంద్ కన్నయ్యలాల్ సోలంకి, మరియు గుజరాత్‌కు చెందిన నారాయణలు బ్యాగుల వ్యాపారం చేస్తుంటారు. బుధవారం ఉదయం అందాజ 10 గంటల సమయంలో సూర్యాపేట డిఎస్పి నాగభూషణం పర్యవేక్షణలో సిఐ జి.రాజశేఖర్ ఆదేశానుసారం ఎస్ఐ యాకుబ్, క్రైమ్ హెడ్-కానిస్టేబుల్స్ జి. కృష్ణయ్య, జి.కరుణాకర్, జె. సైదులు, కానిస్టేబుల్లు కె.ఆనంద్, హోమ్‌గార్డ్ సి హెచ్ మధులు సూర్యాపేట పట్టణంలో పెట్రోలింగ్ చేయుచుండగా ఖమ్మం ఎక్స్ రోడ్డు వద్ద ఇద్దరు వ్యక్తులు అనుమనస్పదంగా ఉండి పోలీస్ వాహనం ను చూసి పారిపోవుటకు ప్రయత్నించగా వారిని పట్టుకొని చెక్ చేయగా వారి వద్ద కొన్ని పురతణ వెండి నాణేలు, నఖిలి బంగారు గొలుసు మరియు కొన్ని బంగారు ఆభరణాలు ఉండగా పోలీస్ విచారణలో వారు ఆగస్టు నెలలో ఖమ్మం వద్ద గల ఏదులాపురంలో నివాసం ఉండి అక్కడ ఇద్దరు నిందితులు కలిసి బ్యాగ్‌ల వ్యాపారం చేస్తూ తెలంగాణలోని పలు ప్రాంతాలలో సంచరిస్తూ అక్కడికి దగ్గరలో కాల్వ ఒడ్డు సమీపంలో గల చికెన్ షాప్ నడుపుకునే పిర్యాదురాలితో వారితో మొదటగా పరిచయం ఏర్పరచుకున్నారు. మెల్లగా వారితో మాది మహారాస్ట్రా స్టేట్, మేము రోడ్డు తొవ్వకం పని చేస్తాము, రోడ్డు త్రవ్వకాలలో మాకు కొన్ని పురాతన నాణేలు వాటితోపాటు బంగారు గొలుసు దొరికింది, అది సుమారు 2 కిలోలు ఉంటుంది, మేము ఆ బంగారాన్ని తీసుకొని వెళ్ళుటకు చెక్ పోస్ట్ ల వద్ద ఇబ్బంది అవుతుంది కనుక ఆ బంగారాన్ని ఇక్కడే తక్కువ రేటుకు అమ్మదలిచినాము. ఇట్టి విషయం ఎవరికి చెప్పవద్దు అని పిల్లలపై ఒట్టు వేయించుకొని, ఒక బంగారు గుండు ను ఇచ్చి చెక్ చేయించుకోని నమ్మకం ఉంటేనే కొనండి అని నమ్మించి వెళతారు. వారు చెక్ చేసి నిజం బంగారం అని తెలిసాక వారితో మా దగ్గర రెండు కేజీల బంగారం ఉంది మొత్తం పది లక్షలకు అమ్ముతాము డబ్బులు రెడీ చేసుకొని రండి అని చెప్పుతారు. ఫిర్యాదురాలు వద్ద డబ్బు లేక పోవటంతో తనవద్ద సుమారు 12 తులల బంగారు ఆభరణాలు ఉన్నాయని తెలుపగా పై నిందితులు దానికి అంగీకరించి పిర్యాదూరాలిని తేదీ: 22-08-2023 రోజున ఉదయం సమయంలో ఖమ్మం నుండి సూర్యాపేటకు రమ్మని చెప్పి అక్కడ రహస్య ప్రాంతానికి తీసుకొని వెళ్ళి 9 తులల బంగారు ఆభరణాలు మరియు 1 లక్ష డబ్బులు తీసుకొని వారి వద్ద ఉన్న మూట ను పిర్యాదురాలికి ఇచ్చి వెంటనే అక్కడి నుండి వెళ్లిపోయారు. పిర్యాదిరాలు ఆ మూటని విప్పి చూడగా అందులో నకిలీ బంగారం పూసల దండలు కనిపించగా మోస పోయామని తెలుసుకున్నారు. ఈ సమావేశం నందు అదనపు ఎస్పి నాగేశ్వరరావు, డిఎస్‌పి నాగభూషణం, సూర్యాపేట పట్టణ సీఐ రాజశేఖర్, సూర్యాపేట పట్టణ ఎస్ఐ లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్ సమీక్షా

**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ :** జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి నిర్మాణ పనుల వివరాలను జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ సమీక్షించారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్, ఇరిగేషన్, ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్, ఆర్ అండ్ బి, ఆర్.డబ్ల్యూ.ఎస్, పబ్లిక్ హెల్త్, మున్సిపల్,ఇంజనీరింగ్ విద్య సంక్షేమం తదితర శాఖల ఇంజనీర్లు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉన్నందున ప్రస్తుతము జరుగుతున్న అభివృద్ధి నిర్మాణ పనులు ఎన్నికల నిబంధనల మేరకు జరగాలన్నారు. ఇప్పటివరకు ప్రారంభించని పనులను ఎన్నికల కోడ్ ముగిసే వరకు వాయిదా వేయాలన్నారు. ఎట్టి పరిస్థితిలోనూ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు, నూతన పనులు చేపట్టరాదని సూచించారు. ఇరిగేషన్ శాఖ పరిధిలోని ప్రాజెక్టుల మరమ్మత్తులు, రిపేర్లు, షట్టర్ పనులు మొదలగున్నవి అవసరమైతే ఈసీ అనుమతి తీసుకొని చేయాలన్నారు. గ్రామపంచాయతీలలో ఇప్పటికే ప్రారంభమైన వివిధ దశలలో ఉన్న నిర్మాణ పనులు యధావిధిగా కొనసాగించవచ్చు అన్నారు. మున్సిపల్, రెవెన్యూ, ఆర్ అండ్ బి, ఇరిగేషన్, పంచాయతీరాజ్, మొదలగు శాఖల అధీనంలోని అతిథి గృహాల్లో ఆయా నియోజకవర్గాల ఆర్వోలకు అప్పగించాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఎలాంటి సభలు, సమావేశాలు, ప్రచారాలు చేయరాదన్నారు. అదేవిధంగా ఎలాంటి పోస్టర్లు, బ్యానర్లు, స్టిక్కర్లు ఏంటినీచరాదని తెలిపారు.



మున్సిపాలిటీలలో ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులపై హోర్డింగ్స్, వాల్ పోస్టర్లు, బ్యానర్లు, మొదలగునవి ఎన్నికల నిబంధన వేరకు తొలగించాలన్నారు. నియోజకవర్గం కేంద్రాలలో ఆర్.ఓ కార్యాలయాలకు అవసరమైన మరమ్మతులు, రిపేర్లు, టాయిలెట్స్ వంటి మౌళిక సదుపాయాల పనులు చేయాలని సంబంధిత శాఖల ఇంజనీర్లను, అధికారులను కోరారు. ఈసమావేశంలో సిపిఓ బాలశౌరి, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ న ేం ం ద్ ంగ్ ెం డ్డి , అ ం్ డ్ బ ్ల్య ఎ న్ ఈఈ. ముజీబుద్దిన్, పి. అర్. ఎన్. ఈ. తిరుపతయ్య, మున్సిపల్ కమిషనర్లు,, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనిధి సురక్ష బీమా కింద తక్షణ సహాయం

మునుగోడు అక్టోబర్ 11 ప్రభాతవార్త



మండలపరిధిలోని చీకటిమామిడి గ్రామానికి చెందిన మహిళ సంఘం సభ్యురాలు బోయపల్లి నిర్మల బుధవారం అనారోగ్యంతో మరణించగా దహన సంస్కారాల నిమిత్తం తక్షణ సహాయంగా సంఘబంధం -2 నుండి రూ.5 వేలను వీవోఏ లలిత అందజేశారు. ఈ సందర్భంగా వీవోఏ మాట్లాడుతూ మహిళ సాధికారత కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన శ్రీనిధి పథకం ద్వారా గత రెండు సంవత్సరాల క్రితం రుణం పొందారని అన్నారు. శ్రీనిధి సురక్ష బీమా ద్వారా మరణించిన సభ్యురాలు యొక్క రుణం మాఫీ నిమిత్తంగా తక్షణ సహాయం అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ సంఘబందం అధ్యక్షురాలు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి బాలికల అండర్-17 రగ్బీ క్రీడలకు జైకేసారం విద్యార్థుల ఎంపిక

చౌటుప్పల్, అక్టోబర్ 11 ప్రభాతవార్త



చౌటుప్పల్ మండలం జైకేసారం గ్రామ జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థులు ఎం.హర్షిత, జి.సింధు, ఎం.చందన, ఎ.నందిని, యం.కల్యాణిలు రాష్ట్ర స్థాయి అండర్-17 రగ్బీ క్రీడల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనపర్చి రాష్ట్ర పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 12 నుంచి 14వ తేదీ వరకు మహబూబ్‌నగర్ జిల్లా తొర్రూరులో జరుగుతున్న రాష్ట్ర స్థాయి క్రీడల్లో తమ ప్రతిభను మరోసారి ప్రదర్శించనున్నట్లు వ్యాయమ ఉపాధ్యాయులు అంబటి రేణుక తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థినీలను ప్రధానోపాధ్యాయులు ఎం.మోహన్‌రెడ్డి, సర్పంచు కె.సైదులు, ఉప సర్పంచు బి.యమున, ఎంపిటిసి మందుల శ్రీశైలం, ఉపాధ్యాయులు కె.వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు అభినందించారు.

# చల్మెడను మర్యాదపూర్వకంగా కలిసిన వేములవాడ పట్టణ ముస్లిం సోదరులు

వేములవాడ టౌన్, ప్రభాతవార్త.



వేములవాడ పట్టణానికి చెందిన ముస్లింలు బుధవారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహ రావును వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలువురు ముస్లిం సోదరులు మాట్లాడుతూ పట్టణంలో తమకు సంబంధించిన చాలా వరకు అభివృద్ధి పనులు పెండింగ్‌లో ఉన్నాయని, పలు సమస్యలు ఉన్నాయని వివరించారు. అనంతరం చల్మెడ మాట్లాడుతూ ఎమ్మెల్యేగా గెలిచిన ఆరు నెలల్లోపే సమస్యలతోపాటు పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని హామీ ఇవ్వగా, ముస్లిం సోదరులు హర్షం వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో తాము చల్మెడ వెంటే ఉంటామని, ఆయనను భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ముస్లిం సోదరులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముస్లిం కమిటీ అధ్యక్షులు మహమ్మద్ అక్రం, సెక్రటరీ మహమ్మద్ వలీ, మసీద్ అధ్యక్షులు మొహమ్మద్ సర్వర్‌పాషా, మహమ్మద్ బషీర్, అబ్దుల్ రజాక్, మహమ్మద్ కరీం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పీరు మొహమ్మద్, కో ఆప్షన్ మెంబర్ బాబున్, అంజద్ పాషా, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# మాదంతా బిఆర్ఎస్ కుటుంబమే

- గ్రూపులు అనేది సృష్టించబడింది మాత్రమే
- కలిసికట్టుగా పని చేసి సిఎం కెసిఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయాలన్నదే మా అందరి లక్ష్యం
- రాబోయే రోజుల్లో మనోహర్ రెడ్డికి సముచిత స్థానం కల్పించేందుకు నా వంతు కృషి చేస్తా

వేములవాడ, ప్రభాతవార్త.



తమదంతా బిఆర్ఎస్ కుటుంబమేనని, తమలో ఎలాంటి గ్రూపులు లేవని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నర్సింహ రావు స్పష్టం చేశారు. బుధవారం వేములవాడ పట్టణంలోని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో వారి నివాసంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో లక్ష్మీ నర్సింహ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము అందరం బిఆర్ఎస్ జెండా నీడలో పని చేస్తున్నామని, రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా, సిఎం కెసిఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయడమే ధ్యేయంగా కలిసికట్టుగా ముందుకు వెళ్తామని అన్నారు. మనోహర్ రెడ్డికి కొంత అన్యాయం జరిగినా మాట వాస్తవమేనని, రాబోయే రోజుల్లో ఆయనకు సముచిత స్థానం కల్పించేందుకు సిఎంకెసిఆర్, మంత్రి కెటిఆర్‌లతో మాట్లాడి సాయశక్తుల కృషి చేస్తానని అన్నారు. మనోహర్ రెడ్డి అభిమానులు ఎవరూ అధైర్యపడవద్దని, అందరం కలిసికట్టుగా పని చేసి కారు గుర్తు గెలుపునకు కృషి చేద్దామని, అందరికీ న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఏది ఏమైనా మనోహర్ రెడ్డికి సముచిత స్థానం కల్పించడం నా బాధ్యత అంటూ భరోసా కల్పించారు. అనంతరం 6వ వార్డుకు చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీలో చేరగా, లక్ష్మీనర్సింహ రావు వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# టూరిస్టులు వస్తుంటారు... పోతుంటారు...

వేములవాడ, ప్రభాతవార్త.

టూరిస్టులు వస్తుంటారు... పోతుంటారు... వేములవాడ నియోజక వర్గ ప్రజల బాధలు తెలిసిన వ్యక్తిగా తనను గెలిపించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ పట్టణంలోని సుభాష్ నగర్, ఉప్పుగడ్డ వీధిలో బుధవారం గడపగడపకు కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీల కరపత్రాలు ఇంటింటికి పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాటడుతూ నేను ప్రజల మనిషినని, ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తినని అన్నారు. నేను లోకల్, నన్ను ఓడించడానికి బిఆర్ఎస్ నాయకులు డబ్బు సంచులతో వస్తున్నారని, నేను మిమ్మల్ని నమ్ముకున్నానని, వాళ్లు డబ్బులను నమ్ముకున్నారని పేర్కొన్నారున. నేను గెలిస్తే ప్రజలు గెలిచినట్లేనని, వాళ్లు గెలిస్తే డబ్బు గెలిచినట్లని, ఒక్కసారి ఆలోచన చేయాలని కోరారు. ఓట్లు ఉన్నాయని మన దగ్గరికి వచ్చే వాళ్లు గడిచిన 10 ఏళ్లుగా ఎప్పుడైనా కనపడ్డారా ఒక్కసారి ఆలోచన చేయాలని, కష్టం వచ్చిన కన్నీళ్లు వచ్చిన, పెళ్లయిన, పేరంటం అయిన, చావైనా మీ బంధువుల కంటే ముందుండి మీకు అండగా ఉన్నది తానని, మరి వాళ్లు కేవలం డబ్బులు ఇచ్చి ఓట్లు దండుకుందామని వస్తున్నారని తెలిపారు. అలాంటి బిఆర్ఎస్ నాయకులకు ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టాలని, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు రావడంకోసం ఒక్క అవకాశం కల్పించాలని ప్రజలను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, నాయకులు చిలుక రమేష్, సంఘ స్వామి యాదవ్, కూరగాయల కొమురయ్య, తూం పద్మ, కనికరపు రాకేష్, నాగుల విష్ణు, వస్తాది కృష్ణ, నాగుల రాము, సగ్గు పద్మ, తోటలహరి, సూగురి లక్ష్మి, కూర దేవమ్మ, దూలం భూమేష్ గౌడ్, అక్కనపల్లి నరేష్, అరుణ్ తేజ చారి, రెక్సిన్ శ్రీను, తంగేళ్ల గణేష్, సాబీర్, లింగంపల్లి కిరణ్, దాడి మల్లేశం, ఖమ్మం గణేష్, షేక్‌ఫిరోజ్ తదితరులున్నారు.



# గరిడేపల్లిలో పోలీసుల తనిఖీలు

గరిడేపల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త



మండల కేంద్రమైన గరిడేపల్లిలో ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో పోలీసులు వాహనాల తనికీలను ముమ్మరం చేశారు. బుధవారం గరిడేపల్లిలో ఎస్ఐ వెంకటరెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు ప్రతి వాహనాన్ని తనికీ చేశారు. కార్లను, దిచక్రవాహనాలను, ఇతర వాహనాలను చెక్‌చేసి వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల నిబంధనల మేరకు వాహనాలను తనికీ చేస్తున్నామని, ప్రతి ఒక్కరు 50రూపాయలకు మించి నగదును ఇతర వస్తువులను తీసుకెళ్లవద్దని అంతకంటె ఎక్కువగా నగదు పట్టు బడితే వాటికి సంబంధించిన వివరాలను అందించాల్సి వుంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్ఐ రాములు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మాజీ ఎంపిటిసికి తీవ్ర గాయాలు

చౌటుప్పల్, అక్టోబర్ 11 పభాతవార్త



చౌటుప్పల్ పట్టణంలోని తంగడపల్లి రోడ్డు వద్ద బుధవారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. విజయవాడ నుంచి హైద్రాబాద్ వైపు వెల్తున్న కంటైనర్ అదే సమయంలో తంగడపల్లి రోడ్డు నుంచి చిన్న కొండూరు రోడ్డు వైపు నడుకుంటూ రోడ్డు దాటుతున్న వర్కట్‌పల్లి మాజీ ఎంపిటిసి మీసాల బుచ్చమ్మను అతివేగంతో వచ్చి ఢీ కొట్టింది. ఈ ప్రమాదం లో బుచ్చమ్మ కాళ్లు నుజ్జు నుజ్జు అయ్యాంది. కంటైన్ లారీ ముందుకు వెళ్లి డివైడర్‌ను ఢీకుని ఆగిపోయింది. వెంటనే సమీపంలో ఉన్న ప్రజలు గుర్తించి అర్చడంతో కంటైనర్ నిలుపుదల చేయడంతో ప్రానాలతో బయటపడింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బుచ్చమ్మను చికిత్స నిమిత్తం హైద్రాబాద్ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నారు.

# వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచన హాలియా విద్యార్థులు

హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 11:



శ్రీ సత్యసాయి సేవ సమితి హాలియా వారి సౌజన్యంతో సెప్టెంబర్ 13వ తేదీన జిల్లా స్థాఇలో పాఠశాల స్థాయి బాల బాలికలకు నిర్వహించిన కాలాన్ని వృధా చేస్తే జీవితాన్ని వృధా చేసినట్లే వ్యాసరచన పోటీల్లో హాలియా మున్సిపాలిటీలోని వీఎస్అర్ పాఠశాలకు చెందిన విద్యార్థులు డి.ప్రీతం కుమార్, చల్లా మేఘన, హాలియా పబ్లిక్ స్కూల్‌కు చెందిన యడవల్లి మనితేజ్‌లు జిల్లా స్థాయిలో ద్వితీయం స్థానం సాధించారు. ఈసందర్భంగా బుధవారం సేవాదళ్ జిల్లా ఇన్‌చార్జ డి.వెంకటేశ్వర్‌రెడ్డి అభినందించి ప్రశంసా పత్రంతో పాటు గోల్డ్‌మెడల్, మెమెంటోలను ప్రధానం చేశారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను వీఎస్అర్ పాఠశాల కరస్పాండెంట్ శివర్ల వెంకటయ్య, ఉపాధ్యాయులు సాయిరాంరెడ్డి, జానయ్య, సాయికుమార్, నాగయ్య, జ్యోతి, పరమేష్, అశ్విని, హాలియా పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ మేడేపల్లి మోహన్‌రావు, డైరెక్టర్ తడకమళ్ల శ్రీనివాస్‌లు, ప్రధానోపాధ్యాయులు గోపినాయర్, పీఈటీలు యడవల్లి రాంబాబు, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

# ఉపాధిహామీ పని ప్రదేశంలో డ్రోన్ కెమెరా పర్యవేక్షణ రద్దు చేయాలి

**: ములకలపల్లి రాములు**

*మునగాల, అక్టోబర్ 11, (ప్రభాతవార్త):*
ఉపాధిపథకంలో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న కూలీల పని పర్యవేక్షణ డ్రోన్ కెమెరాల ద్వారా పర్యవేక్షించాలని దాని ఆధారంగానే వేతనాలు చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించడం కూలీలకు తీరని అన్యాయం జరుగుతుందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు అన్నారు. బుధవారం అఖిల భారత వ్యవసాయ సంఘం పిలుపులో భాగంగా ఉపాధిహామీ చట్టాన్ని పరిరక్షించాలని కోరుతూ స్థానిక ఎంపీడీఓ ఎంపీఓ మెమోరాండం అందించడం జరిగింది. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ ఇప్పటికే మోడీ ప్రభుత్వం ఉపాధిహామీ చట్టానికి బడ్జెట్లో కుదించిందని, మెటీరియల్ కాంపౌండ్ పెంచిందని తద్వారా కూలీలకు పని లేక వలసలు పోతున్నారని కనీసం వేతనం అమలు జరగట్లేదు అని వారు విమర్శించారు. ఇప్పటికే జాబ్ కార్డును ఆధార్ కార్డు అనుసంధానం చేయడంతో సరిగా లింకు రాక వందల జాబు కార్డు రద్దవుతున్నాయని వారు విమర్శించారు. ఉపాధి హామీ చట్ట రక్షణ కోసం కూలీలందరూ ఉద్య



మించాలని వారు పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోమపంగు జానయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు అరే రామకృష్ణారెడ్డి, మండల నాయకులు కిన్నెర వెంకన్న, ఇటికాల వెంకులు లంజపల్లి వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# దళితుల పట్ల కాంగ్రెస్ పార్టీ వైఖరి బాధాకరం

*కోదాడ రూరల్ (ప్రభాతవార్త):*
దళితబంధు పథకం లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరకుండా కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి చింతాబాబు మాదిగ అన్నారు. బుధవారం పట్టణంలోని స్థానిక టి ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో నియోజకవర్గ అధ్యక్షులు బచ్చలకూరి నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. దళితులు ఆర్థికంగా ఎదిగేందుకు చేపట్టిన దళిత బంధు పథకాన్ని అడ్డుకునేందుకు నల్గొండ ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేయడం చాలా బాధాకరం అన్నారు. దళితుల పట్ల కాంగ్రెస్ పార్టీ వైఖరిని తీవ్రంగా



ఖండిస్తున్నట్లు తెలిపారు. వెంటనే దళితబంధు పథకంపై ఎలక్షన్ కమిషన్‌కు ఇచ్చిన ఫిర్యాదును ఉపసంహరించు కోవాలని అన్నారు. లేనియెడల ఓట్ల కోసం దళితవాడలకు వచ్చే కాంగ్రెస్ పార్టీ నాయకులను అడుగడుగునా అడ్డుకుంటామని హెచ్చరించారు. తక్షణమే దళితులకు బే షరతుగా క్షమాపణ చెప్పాలన్నారు. ఈ సమావేశంలో కోదాడ మండల అధ్యక్షులు పోలంపల్లి, శ్రీను, అనంతగిరి అధ్యక్షులు కొత్తపల్లి శ్రీను, అనిల్, కోదాడ టౌన్ కందుల శ్రీను, చిలుకూరి అధ్యక్షులు కందుకురు కోటేశ్వరరావు, మోతె అధ్యక్షులు వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా

**-కొలిశెట్టి రుక్మారావు మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ**

*సూర్యాపేట రూరల్ (ప్రభాతవార్త):*
సూర్యాపేట బీఆర్ఎస్ పార్టీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీగా పనిచేస్తున్న కొలిశెట్టి రుక్మారావు పార్టీకి రాజీనామా చేస్తున్నట్లుగా విలేకరుల సమావేశంలో తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ విధి విధానాలు ఎన్నికల సమయంలో ప్రజలను ప్రభుత్వ పథకాలతో మభ్య పెడుతూ ఓట్లు వేయించుకున్న ఇలాంటి ప్రభుత్వాన్ని తన ఎన్నడూ చూడలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి నిరంకుశ పాలనను వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లుగా ఆయన తెలిపారు. అంతేకాకుండా తను త్వరలో బహుజన సమాజ్ పార్టీలో చేరుతున్నానని,



సూర్యాపేట నియోజకవర్గం పార్టీ ఇంచార్జ్ వట్టే రేణుకను కలవడం జరిగిందని ఆయన అన్నారు.

# అక్రమ మద్యం పట్టివేత

*వేములవాడ, (ప్రభాతవార్త).*



వేములవాడ రూరల్ మండలం మల్లారం గ్రామంలో అక్రమంగా మద్యం అమ్ముతున్నాడన్న సమాచారం మేరకు తనిఖీ చేయగా, అక్రమ మద్యం లభించడంతో సీజ్ చేసి కేసు నమోదు చేశామని వేములవాడ రూరల్ ఎస్ఐ మారుతి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎవరైనా అక్రమంగా మద్యం అమ్మినట్లయితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేల ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రతీ ఒక్కరూ ఎన్నికల నియమావళిని ఎవరు ఉల్లంగించకూడదని సూచించారు. మల్లారం గ్రామానికి చెందిన గడ్డం పర్శ రాములు, అతని ఇంట్లో సోదా చేయగా, 7వేల రూపాయల విలువ గల మద్యం దొరకగా, దానిని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# వేములవాడ పట్టణంలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్

**- కాంగ్రెస్‌ను వీడి కారెక్కిన గన్నమనేని**

*వేములవాడ, (ప్రభాతవార్త).*
వేములవాడ పట్టణంలో కాంగ్రెస్ పార్టీకి భారీ ఎదురు దెబ్బ తగిలింది. పట్టణానికి చెందిన మాజీ ఉప సర్పంచ్, మాజీ కౌన్సెలర్, కాంగ్రెస్ పార్టీ కీలక నేత గన్నమనేని రామారావు బుధవారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహ రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన ఆయనకు లక్ష్మీ నరసింహా రావు కండువా కప్పి ఆహ్వానించారు.






# ముమ్మరంగా వాహనాల తనిఖీలు

**-భారీగా దొరుకుతున్న నగదు**

*కోదాడ రూరల్ (ప్రభాతవార్త):*



కోదాడ మండల పరిధిలోని రామాపురం ఎక్స్ రోడ్ చెక్‌పోస్ట్ వద్ద వాహనాల తనిఖీల్లో భారీగా నగదు పోలీసులు స్వాధీనం చేసుకుంటున్నారు. బుధవారం నాగారం మండల ఈటూరుకు చెందిన చేపల వాపారి నర్ర నరేష్ కుమార్ మారుతి సుజుకి వాహనంలో పడవలు కొనుగోలు చేసేందుకు రూ.1లక్ష 50వేలు తీసుకువెళ్తుండగా పట్టుకున్నారు. మరో సంఘటనలో నాగపూర్‌కు చెందిన అతావుల్లా ఖాన్ గ్రానైట్ కొనుగోలు చేసేందుకు ప్రకాశం జిల్లా మార్టూరుకు రూ.1లక్ష 96వేలు తీసుకువెళ్తుండగా కోదాడ పోలీసులు స్వాధీనం చేసుకొని ఫ్లయింగ్ స్క్వాడ్‌కు అందజేశారు. కాగా మరో ఘటనలో తమ్మర స్టేజి వద్ద అనంతగిరి పోలీసులు హుజూర్నగర్ మండలం కరక్కాయలగూడెం కి చెందిన ధాన్యం వ్యాపారి చింతకుట్ల కోటేశ్వరరావు రూ.7లక్షల 30వేల టయోటా కారులో తీసుకెళుతుండగా పట్టుకొని ఫ్లయింగ్ స్క్వాడ్‌కు విచారణ నిమిత్తం అందజేశారు.

# ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలి

**-ఎంపీపీ చింత కవితా రెడ్డి**

*కోదాడ రూరల్ (ప్రభాతవార్త):*



ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు సమన్వయంగా పని చేయాలని గ్రామల్లో అపరిష్కృతంగా కృషి చేయాలని పనులను వెంటనేపూర్తి చేయాలని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అధికారులు ఎక్కడా ఆలసత్వం వహించరాదని ఎంపీపీ చింత కవితా రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలను ప్రజా ప్రతినిధులు, అధికారులు వారిధిగా వ్యవహరించి ప్రజలకు చేరువ చేయాలని ప్రభుత్వ లక్ష్య సాధనకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మల్లెల రాణి, ఎంపీడీఓ విజయ శ్రీ, ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

**- టిపిసిసి అధికార ప్రతినిధి కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జీ మేడిపల్లి సత్యం**

గంగాధర ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం పనిచేసే ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని టిపిసిసి అధికార ప్రతినిధి కాంగ్రెస్ పార్టీ చొప్పదండి నియోజక వర్గ ఇంచార్జీ మేడిపల్లి సత్యం అన్నారు. బిజేవైఎం గంగాధర మండల ఉపాధ్యాఉలు రొండ్ల అనిల్ రెడ్డి మండల కోశాధికారి వేములవాడ సంజీవ్ మరో 50 మంది కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. చొప్పదండి నియోజక వర్గంలో విజయకేతనం ఎగురవేసి చొప్పదండి గడ్డ కాంగ్రెస్ పార్టీకి అడ్డా అని బిఆర్ఎస్, బిజేపి పార్టీలకు చూపిస్తామన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీతో జరిగిన అభివృద్ధిని చూసి వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తను కడుపులో పెట్టుకుని కంటికి రెప్పలా కాపాడుకుంటామని అన్నారు. చొప్పదండి నియోజక వర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా రెండుసార్లు ఓటమి ఎదుర్కొన్న నియోజకవర్గ సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తున్నానని అన్నారు. ప్రజలు ఆశీర్వదించి ఒక్కసారి అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పురమల్ల మనోహార్, పడాల రాజన్న, జాగిరపు శ్రీనివాస్ రెడ్డి, వీరేశం, యగ్నేష్, కరుణాకర్, శ్రీనివాస్ రెడ్డి, మహేష్, మల్లేశం, నాగేందర్, కరీం, తదితరులు ఉన్నారు.

# గర్శకుర్తి గ్రామ మూలమలుపు వద్ద ప్రమాదకరంగా తారు రోడ్డు

గంగాధర ప్రభాతవార్త:

గంగాధర మండల పరిదిలోని గర్శకుర్తి కి వెళ్లే తారు రోడ్డుకు ఓ ప్రక్క బారీ వర్షాల కారణంగా పూర్తిగా దెబ్బతిన్నది. అతి ప్రమాదకరంగా మారింది. అదమరిచి ప్రయాణిస్తే పేను ప్రమాదమే చోటు చేసుకునే అవకాశం ఉంది నిత్యం గర్శకుర్తి నుండి కురిక్యాల, గంగాధర వైపు నిత్యం ప్రజలు రాత్రింబవళ్లు ప్రయాణిస్తుంటారు. గతనెల రోజుల క్రితం కురిసిన బారీ వర్షాలు తారు రోడ్డుకు కల్వర్టు ఉండడంతో రోడ్డు ప్రక్క మట్టి పూర్తిగా కొట్టుకుపోయి లోగా మారి ప్రమాదానికి తావిస్తుంది. ఎలాంటి సేఫ్టీ పోల్స్ లేకపోవడం వల్ల ప్రమాదం చోటు చేసుకునే అవకాశం ఉంది. అసలే మూలమలుపు ఆపైగా రోడ్డు పక్కన కల్వర్టుకు ఎలాంటి సెఫ్టీ పోల్ లేకపోవడం ప్రమాదానికి అనావాలుగా మిగిలింది. స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు సమస్యను గుర్తించకపోతే పేను ప్రమాదాలకు దారి తీస్తుందని ప్రయాణీకులు ఆవేదన చెందుతున్నారు. బారీ వర్షాలు కురిసి రెండు నెలలు కావస్తున్న సమస్యపై ఎలాంటి గుర్తింపు లేకపోవడం శోచనీయమని వెంటనే



సమస్యను గుర్తించి స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు మరమ్మతులు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# నూతన సబ్‌స్టేషన్ సందర్శించిన సిఎండి వేణుగోపాల్ రావు

గంగాధర ప్రభాతవార్త:



గంగాధర మండలంలోని ఒద్యారంలో కొత్తగా ఏర్పాటు చేసిన సబ్ స్టేషన్‌ను సిఎండి అన్నమనేని గోపాల్‌రావు విజిట్ చేశారు. సబ్ సేష్టన్ పనులు పరిశీలించారు. క్రింది స్థాయి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. విధులు సక్రమంగా నిర్వార్తించాలని అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈయన వెంట ఎఇ గంగాదర్, డిఇఇ తిరుపతి, కన్‌స్ట్రక్షన్ డిఈ టౌన్ డిఇఇ రాజాం, ఎడిఇ అంజయ్య, ఏఈ సవాయినాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గోరంటాలలో బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



ఎన్నికల నోటిఫీకేషన్ విడుదల కావడంతో గంబీరావుపేట మండలం గోరంటాల గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు బుధవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ నెల 17న ఎన్నికల శంకారావం పూరించడానికి విచ్చేస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్ బహిరంగ సభ జనసమీకరణలో భాగంగా జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ ఇంటింటా తిరిగి ఆడపడుచులకు బొట్టు పెట్టి సీఎం సమావేశానికి హాజరుకావాలని ఆహ్వానించారు. సిరిసిల్ల నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత కెటిఆర్‌కు ఓటువేసి భారిమెజార్టీలో గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొలుముల అంజమ్మ, నాయకులు కొమిరిశెట్టి లక్ష్మణ్, బాల్‌రెడ్డి, ఎంపీటీసీ ఎర్రం అంజిరెడ్డి, ఉప సర్పంచ్ బాల్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు సురేందర్‌లతో పాటు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపు నిర్వాహకులపై కేసు నమోదు

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధీలో కొత్తపల్లి గ్రామానికి చెందిన బొడిపల్లి కోటేశ్వర్, నారాయణ లు ఎలాంటి అనుమతి లేకుండా మద్యాన్ని విక్రయిస్తుండగా ఎన్నికల కోడ్ అమలులో భాగంగానే వారి దుకాణాన్ని తనిఖీ చేయగా సుమారు 35వేల మద్యం, అదే విధంగా మండలంలోని బేతిగల్ గ్రామానికి చెందిన వైద్యుల సత్యనారాయణ ఎలాంటి అనుమతి లేకుండా సుమారు 7500 విలువ మద్యాన్ని స్వాధీన పరుచుకుని పై నిర్వాహకులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఆసీఫ్ బుధవారం తెలిపారు. వీణవంక మండలంలోని వివిధ గ్రామాలలో నేర చరిత్ర కలిగిన వారిని సత్ ప్రవర్తణ కలిగి ఉండాలని మండలంలోని 30 మందిని మండల తహశీల్దార్ తిరుమల రావు ఎదుట హాజరుపరిచినట్లు ఎస్ఐ ఆసిఫ్ బుధవారం తెలిపారు.

# ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :



అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్బంగా బుధవారం జగిత్యాల పట్టణంలోని ఆనంద నిలయంలో కార్యక్రమం ఏర్పాటు చేయనైనది. ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు డ్రాయింగ్, వ్యాస రచన పోటీలు నిర్వహించటం జరిగింది. ప్రతిభ చూపిన పిల్లలకు బహుమతులు జిల్లా సంక్షేమ అధికారి ఆడెపు భాస్కర్ అందించారు. ఈ సందర్భంగా పిల్లలచే ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. బాలలపై జరుగుతున్న వేధింపులను దాడులు, బాల్య వివాహాలు జరగకుండా బాలకార్మికులుగా మారకుండా అందరు శ్రద్దగా చదువుకొని మంచి స్థాయిలో ఉండుటకు కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సిడిపివోయం వీరలక్ష్మి, ప్రిన్సిపల్ షభాన, సూపర్వైజర్లు, జిల్లా కో ఆర్డినేటర్ వి. మధుకుమార్, మిషన్ కో ఆర్డినేటర్ అశ్విని, ఐసిపిఎస్, చైల్డ్ లైన్ సిబ్బంది, పిల్లలు పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజలు చేసిఎన్నికల ప్రచారం ప్రారంభించిన సుంకె రవిశంకర్

కొడిమ్యాల, ప్రభాతవార్త :



కొడిమ్యాల మండలంలోని నల్లగొండ నరసింహ స్వామి దేవస్థానంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ప్రత్యేక పూజలు చేసి బుధవారం ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. దీనికి ముఖ్య అతిథిగా బోయినపల్లి వినోద్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం నల్లగొండ, తిప్పాయపల్లి, శ్రీరాములపల్లి, నల్లగొండ, పూడూర్, గౌరాపూర్, నరసింహులపల్లి, గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుంకె రవిశంకర్ మాట్లాడుతూ చొప్పదండి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధితో పాటు సంక్షేమ కార్యక్రమాలు చేశాను, మరోసారి అవకాశం ఇవ్వాలని గ్రామ ప్రజలను, మహిళలను కోరారు. తెలంగాణలో కెసిఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రి చేయాలని చొప్పదండి నియోజకవర్గం నుండి నన్ను ఎమ్మెల్యేగా గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. డప్పుచప్పులతో ఒగ్గు కళాకారులతో గ్రామాలకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కొడిమ్యాల ఎంపిపి స్వర్ణలత, జెడ్పిటిసి ప్రశాంతి, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కృష్ణారావు, సింగిల్ విండో చైర్మన్ రాజనర్సింగరావు, మల్యాల మార్కెట్ చైర్మన్ నరేంధర్‌రెడ్డి, పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు, పార్టీ మండల అధ్యక్షులు పులి వెంకటేష్‌గౌడ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# హరిపురంలో డెంగ్యూతో ఒకరు మృతి

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం హరిపురం గ్రామానికి చెందిన బోడ తిరుపతి రెడ్డి (50) అనే వ్యక్తి డెంగ్యూ సోకి మృతి చెందాడు. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గత నాలుగు రోజులుగా జ్వరం రావడంతో కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం పొందుతూ వ్యాధి ప్రభావం తీవ్రం అవ్వడంతో బుధవారం మృతి చెందాడు. మృతునికి భార్య, ఒక కుమారుడు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం లింగన్నపేట ఐసీడీఎస్ పరిధిలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా బుధవారం నిర్వహించారు. అంతర్జాతీయ దినోత్సవం పురస్కరించుకుని బాల్య వివాహాలకు వ్యతీరేకంగా విద్యార్థులు ర్యాలీ నిర్వహించి ప్లేకార్డులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మజ మాట్లాడుతూ ఆడపిల్లలకు రక్షణ కల్పించి, ప్రతీ ఒక్కరు బాల్య వివాహాలను అరికట్టాలని కోరారు. బాల్య వివాహాల నిరోధించాలని అంగన్‌వాడి టీచర్లు, విద్యార్థులు ఈ సందర్భంగా ప్రతీజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల అంగన్‌వాడి టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా పాటించాలి

## జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆర్.వి కర్ణన్

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ

ఎన్నికల ప్రవర్తనా నియమావళిని జిల్లాలో ఖచ్చితంగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి రిటర్నింగ్ అధికారులు, ఎంసిసి నోడల్ అధికారులు ఎంపిడిఓ లు, మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడల్ కోడ్ అమలు రిపోర్ట్ నిర్ణీత ప్రొఫార్మా లలో అందించాలని అధికారులను ఆదేశించారు. మోడల్ కోడ్ అమలు అధికారులు ఎం.పి.డి. ఓ.లు,మున్సిపల్ కమిషనర్ లు తమ హెడ్ క్వార్టర్ వదలి వెళ్ళ రాదన్నారు.72 గంటల లోగా అన్ని ప్రభుత్వ,పబ్లిక్,ప్రైవేట్ స్థలాల్లో గోడలపై రాతలు, ఫ్లెక్సీలు,ఫోటోలు, గుర్తులు,పోస్టర్ లు వెంటనే తొలగించాలని మోడల్ కోడ్ అధికారులను ఆదేశించారు. నియోజకవర్గాల వారిగా ఫ్లయింగ్ స్క్వాడ్ లకు విధులు కేటాయించడం జరిగిందని, ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున అధికారులు ఎలాంటి అలసత్వం, నిర్లక్ష్యం వహించకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ నియమావళిని ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు సి.విజిల్ యాప్ డౌన్ లోడ్ చేసుకోవాలన్నారు.



ఫ్లయింగ్ స్క్వాడ్ సర్వే లెన్స్ బృందాలుఎన్నికల సంబంధిత ఫిర్యాదులపై స్పందించాలని, మద్యం, నగదు, కానుక పంపిణీపై ప్రత్యేక నిఘా ఉంచాలని, సి-విజిల్ యాప్ ద్వారా అందిన ఫిర్యాదులపై స్పందించాలని తెలిపారు. సి - విజిల్ ద్వారా ఫిర్యాదు అందిన 100 నిమిషాలలో సంబంధిత ప్రదేశానికి చేరుకొని చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, డిపిఓ విష్ణువర్ధన్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కె.వి.రమణాచారి పాల్గొన్నారు.

# పోలీసుల విస్తృత వాహన తనిఖీలు

**-రూ.1,34,000 సీజ్**

**-ఎస్ఐ సతీష్‌రెడ్డి**

చింతపల్లి ప్రభాతవార్త:

ఎన్నికల కోడ్ అమలు ఉన్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పోలీసులు విస్తృతంగా వాహన సోదాలు చేస్తున్నారు. అడుగడుగునా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా చింతపల్లి మండల కేంద్రంలో ఎస్ఐ సతీష్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నాగార్జున సాగర్-హైదరాబాద్ హైవేపై పోలీసులు విస్తృత వాహనాల తనిఖీలు నిర్వహించారు. హైదరాబాద్ నుండి మల్లేపల్లి వెళ్తున్న ఒక వాహనంలో ఎటువంటి అనుమతి లేకుండా తరలిస్తున్న రూ.1,34,000ను సీజ్ చేసి, ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సతీష్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల ప్రవర్తనాఆ నియమావళి అమల్లోకి వచ్చినందున నగదు ఇతరత్రా విలువైన




వస్తువుల తరలింపుపై ప్రజల కనీస అవగాహన కలిగి ఉండాలన్నారు. రాష్ట్రంలో సోమవారం నుంచి కోడ్ అమల్లోకి వచ్చిందని, ఎన్నికల ప్రక్రియ డిసెంబరు 5వ తేదీతో ముగుస్తుందని, అప్పటివరకు పౌరులు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల నేపథ్యంలో రూ.50వేలు కంటే ఎక్కువ తీసుకెళ్తున్న క్రమంలో సరియగు పత్రాలను వెంట వుంచుకోగలరని ప్రజలకు సూచించారు.

# సంక్షేమ పథకాలే మళ్ళీ గెలిపిస్తాయి

## ఎమ్మెల్యే రవీంద్ర

దేవరకొండ ప్రభాతవార్త:



సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను మళ్లీ అధికారంలోకి తీసుకువస్తాయని దేవరకొండ శాసనసభ్యులు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర నాయక్ అన్నారు. బుధవారం ఎమ్మెల్యే కాంపు కార్యాలయంలో చందంపేట మండలం ముడుదాండ్ల గ్రామానికి చెందిన 50 మంది ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే రవీందర్ కుమార్ కండువా కప్పి పార్టీలో కి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఆయన తెలిపారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను అధికారంలోకి తీసుకొచ్చేందుకు అందరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ముత్యాల సర్వయ్య, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దొండేటి మల్లారెడ్డి, రైతు బంధు అధ్యక్షుడు బోయపల్లి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్‌లో చేరికలు

రామన్నపేట, అక్టోబరు11 ప్రభాతవార్త

మండలంలోని ఇస్కిళ్ళ గ్రామం నుండి పలువురు కాంగ్రెస్ నాయకులు బుధవారం స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చిరుమర్తి మాట్లాడుతూ కే.సీ.ఆర్ పాలనను కోరుకుంటూ ప్రజలు బిఆర్ఎస్ పార్టీ వైపు చూస్తున్నారని మూడవ సారి కూడా కే.సీ.ఆర్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయ మన్నారు. పార్టీలో చేరినవారిలో బందెల అశోక్, బందెల నాగరాజు, బందెల రమేష్, బందెల ఉత్తరయ్య, పోశబోయిన నరేష్, మాసంపల్లి కృష్ణమూర్తి, దడిపల్లి మహేష్, గుడిసె సతీష్, వల్లమల్ల నర్సింహా తదితరులు పాల్గొన్నారు.



# మృతి చెందిన వారికి నివాళ్ళర్పిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి

రామన్నపేట, అక్టోబరు11 ప్రభాతవార్త

పట్టణానికి చెందిన బచ్చు బాలరాజు అనారోగ్య కారణలతో మృతి చెందగా స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య బుధవారం బాలరాజు మృతదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళర్పించారు. బాధిత కుంటుంబసభ్యులను పరామర్శించి 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. అలాగే మండలంలోని ఉత్తటూరు గ్రామానికి చెందిన రిటైర్డ్ టీచర్ రావు సుధాకర్‌రావు అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా చిరుమర్తి మృతదేహానికి పూలమాల వేసి నివాళ్ళర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.



నల్లగొండ వార్త

# మాదగోని ముత్తయ్య మృతికి మాజీ ఎమ్మెల్యే నివాళి

కట్టంగూర్, అక్టోబర్ 11 ప్రభాతవార్త



కట్టంగూర్ మండల కేంద్రానికి చెందిన మాదగోని ముత్తయ్య (యాదయ్య )మృతి చెందడం పట్ల నకిరేకల్ 'మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం వారి మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబసభ్యులను ఓదార్చారు. అదేవిధంగా నివాళులర్పించిన వారిలో మాజీ జడ్పీటిసి,ఎంపిటిసి2 మాద యాదగిరి, మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, మాజీ ఎంపిటిసి ఐతగోని నర్సింహ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకు యాదగిరి, నాయకులు మిట్టపల్లి శివశంకర్, మర్రి రాజరత్నం, రెడ్డిపల్లి వీరస్వామి, సోమగాని రామకృష్ణగౌడ్, చెరుకు సైదులు, వార్డుసభ్యులు కాపుగంటి గోపి, ఊట్కూరి శ్రీను, గోశిక అంజన్‌కుమార్, పొడిచేటి శ్రీకాంత్,నాయకులు గుండు పరమేష్,యర్కల సత్తయ్య, బుచ్చల వెంకన్న, కానుగు శ్రీను, శెషి,పొడిచేటి జున్ను,దాసరి సంజయ్,ఉపేందర్, చిక్కుల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

కట్టంగూర్, అక్టోబర్ 11 ప్రభాతవార్త



మండలకేంద్రానికి చెందిన మాదగోని ముత్తయ్యగౌడ్ అకాల మృతితో బుధవారం ఆయన మృతదేహానికి ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, జడ్పీటిసి తరాల బలరామ్‌లు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా కుటుంబసభ్యులను ఓదార్చి రూ.ఐదువేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో నకిరేకల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, బిఆర్ఎస్ మండల నాయకులు, పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు పెద్ది బాలనర్సింహగౌడ్, పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ రాచకొండ యాదయ్య, మాజీ వార్డుసభ్యులు కానుగు లింగయ్యగౌడ్, పోగుల అంజయ్య, అంతటి శ్రీను, రెడ్డిపల్లి మనోహర్, అంతటి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాధితుడ్ని పరామర్శించిన మేడి హరికృష్ణ

నార్కట్‌పల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త

మండలంలోని గోపలాయిపల్లి గ్రామానికి చెందిన యువకుడు దేశగాని లెనిన్ అనారోగ్యానికి గురై నల్లగొండ పట్టణంలోని ఒక ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న జిల్లా యువజన సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి మేడి హరికృష్ణ బుధవారం ఆయనను కలుసుకుని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని మనోధైర్యాన్ని కలిగించారు.



# బిఆర్ఎస్‌కు ప్రజలు అండగా ఉండాలి

చిట్యాలరూరల్, అక్టోబర్ 11, ప్రభాతవార్త

బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు అండగా ఉండి నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను మరోసారి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆపార్టీ సీనియర్ నాయకులు పేర్కొన్నారు. నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆదేశాల మేరకు మండల నాయకుల ఆధ్వర్యంలో చిట్యాల మండలంలోని తాళ్లవెల్లంల, వేంబావి, ఎలికట్టె, పేరేపల్లి గ్రామాలలో బిఆర్ఎస్ పోలింగ్ బూత్ కమిటీలను బుధవారం ఏర్పాటు చేశారు. తాళ్లవెల్లంల గ్రామంలో 86వబూత్ కమిటీ ఇంచార్జ్‌గా మామిడాల పాండు, 87వ బూత్ కమిటీ ఇంచార్జ్‌గా బత్తుల వెంకన్న, వేంబాయి గ్రామంలో 88వ బూత్‌కమిటీ ఇంచార్జ్‌గా ఆదె నర్సింహ, ఎలికట్టె గ్రామంలో 89వ బూత్ కమిటీ ఇంచార్జ్‌గా మండల శ్రీనివాస్, 90వ బూత్ కమిటీ ఇంచార్జ్ గా ఉయ్యాల కృష్ణయ్య, పేరేపల్లిలో 67వ బూత్ కమిటీ ఇంచార్జ్ గా రూపని లింగస్వామి, 68 బూత్ కమిటీ ఇంచార్జ్‌గా బూర్గు మల్లేశంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పదేళ్లలో టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించాలన్నారు. గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు సమిష్టిగా పనిచేసి చిరుమర్తిని గెలిపించేందుకు ప్రతిఒక్కరు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈకార్య



క్రమంలో ఆపార్టీ మండల అధ్యక్షుడు ఆవుల అయిలయ్య యాదవ్, ప్రధానకార్యదర్శి కల్లూరి మల్లారెడ్డి, పీఏసిఎస్ చైర్మన్ రుద్రారపు భిక్షం, సీనియర్ నాయకులు కొలను వెంకటేష్‌గౌడ్, సుంకరి యాదగిరిగౌడ్, జనగాం నర్సింహా గౌడ్, కార్మిక విభాగం మండల అధ్యక్షుడు కొలను సతీష్‌గౌడ్, యువజన విభాగం మండల అధ్యక్షుడు తుమ్మల నాగరాజు రెడ్డి,సర్పంచ్ ఉయ్యాల సత్తయ్యగౌడ్, ఎంపిటీసీ గొలనుకొండ దశరథ, భోగ నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు

నార్కట్‌పల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త

జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయంలో తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అన్ని శాఖలననుండి పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మ లను ఆటపాటలతో, సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆడిట్ సెల్ డైరెక్టర్ డా॥కొప్పుల అంజిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అస్తిత్వానికి బతుకమ్మ ప్రతీక అన్నారు. యాదృచ్ఛికంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం రోజునే తెలంగాణ ఆడపడుచుల పండుగ బతుకమ్మను జరుపుకోవడం సంతోష కరంగా ఉందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రజలను సంఘటిత పరిచి చైతన్య పరచడంలో బతుకమ్మ బలమైన ముద్ర వేసిందని ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా॥మద్దిలేటి అన్నారు.అందంగా తీర్చిదిద్దిన బతుకమ్మను ఎంపిక



చేసి బహుమతులను అందజేశారు.కార్యక్రమంలో విశ్వవిద్యాలయం సిబ్బంది ప్రశాంతి, మచ్చిందర్, రామచంద్రుడు, ఒగ్గు సైదులు, ఆనంద్, రామకృష్ణ, అనిత, లోక్షీ ప్రభ, ప్రవళిక, ఇతర అధ్యాపకులు బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ బాలికల దినోత్సవం

నార్కట్‌పల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త



బాల్యవివాహాల నిర్మూలన కోసం దేశవ్యాప్తంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా బుధవారం నల్లగొండ జిల్లా న్యాయ సేవా సమితి వారి పిలుపు మేరకు మండలంలోని అన్ని పాఠశాలలు మరియు కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులతో బాల్యవివాహాల నిర్మూలన ప్రతిజ్ఞ చేయించారు.జిల్లా న్యాయ సేవా సమితి పారా లీగల్ వాలంటీర్ ఎండి షబ్బీర్ హుస్సేన్ ఆధ్వర్యంలో మండలం లోని ఎస్‌పిఆర్, జెడ్‌పిహెచ్ఎస్, మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాలలు, ప్రభుత్వం జూనియర్ కళాశాలలో ప్రతిజ్ఞ చేయించి బాల్యవివాహాల వల్ల కలిగే నష్టాలను వివరించారు.ఎక్కడైనా ఇటువంటి సంఘటలు చోటు చేసుకుంటే 1098 నెంబరుకు గానీ, ఉమెన్ డెవలప్మెంట్ చైల్డ్ వెల్ఫేర్ , లేదా స్థానిక పోలీసులకు గానీ సమాచారం అందించాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు.క్యాక్రమంలో నల్లగొండ జిల్లా న్యాయ సేవా సమితి పారా లీగల్ వాలంటీర్ అద్దంకి శ్రీశైలం చారి, అరుణ జ్యోతి, ఎండి మహమ్మద్, కళాశాలలు మరియు పాఠశాలల యాజమాన్యాలు తదితరులు పాల్గొన్నారు.

## పనులను నాణ్యతతో చేపట్టాలి

### మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్నవెంకటరెడ్డి

చిట్యాల, అక్టోబర్ 11 ప్రభాతవార్త



పట్టణంలో చేపట్టే అభివృద్ధి పనులలో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని మునిసిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్నవెంకటరెడ్డి కాంట్రాక్టర్లకు సూచించారు. మున్సిపాలిటీలోని 12వవార్డ్‌లో బుధవారం అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పనులలో నాణ్యతతో చేపట్టాలని సూచించారు. చేసిన పనులు నాలుగు కాలాలపాటు ఉంటే కాంట్రాక్టర్లకు, పాలకులకు మంచి పేరు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి,కౌన్సిలర్ రేముడల లింగస్వామి, సింగల్ విండో వైస్ చైర్మన్ మెండె సైదులు,సాగర్ల గోవర్ధన్, జిట్టా చంద్రకాంత్, జడల చిన్నమల్లయ్య, ఆవుల ఆనంద్, జగన్, నవీన్, నటరాజు, శంకర్, అఖిల్ తదితరులు ఉన్నారు.

## ఆర్థోడాంటిక్ డే

నార్కట్‌పల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త

కామినేని దంత వైద్యశాలలో నేషనల్ ఆర్థోడాంటిక్ డే సందర్భంగా ఆర్థోడాంటిక్ విభాగంలో ఆర్థోడాంటిక్ వీక్‌లో భాగంగా క్లిప్ చికిత్స అవసరం ఉన్న వారికి ఆధునిక క్లిప్ చికిత్స గురించి అవగాహన సంస్కు నిర్వహించారు. విద్యార్థులను ప్రోత్సహించడానికి కొరకు సిల్వర్ ఆర్ట్, వ్యాస రచన క్విజ్, ఈ-పోస్టర్ , వైర్ ఆర్ట్ పోటీలు నిర్వహించారు.కార్యక్రమంలో డిపార్ట్‌మెంట్ స్టాఫ్ హెచ్‌ఓడి ప్రవీణ్ కుమార్, ప్రొ.డా॥పవన్ కుమార్, డా॥మౌనిక, సీనియర్ లెక్చరర్లు డా॥నరేష్, డా॥సునంద, డా॥సూర్యమిత్ర మరియు పి.జి,యుజి విద్యార్థులు పాల్గొన్నారు.







## కాలువ మరమ్మత్తుకు ఆర్థిక సహాయం

నార్కట్‌పల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త



హైదరాబాదు ఆసిఫ్ నగర్ కాలువలో ఆకులు మరియు మట్టిని తొలగించి మండలంలోని మత్స్య కారులకు సహాయంగా ఉంటానని హామీ ఇచ్చి కాలువ మరమ్మత్తుకు తన వంతు సహాయంగా 2 లక్షల తన సొంత నిధులను అందిస్తానని స్థానిక శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య హామీ ఇవ్వడంతో ఆయనకు మత్స్యశాఖ సభ్యులు, మత్స్యకారులు ధన్యవాదాలు తెలుపుతూ బుధవారం నార్కట్‌పల్లిలో ఆయనను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో మత్స్య శాఖ అధ్యక్షుడు పాపల్లి గ్రామ సర్పంచ్ , సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కర్నాటి ఉపేందర్, మరియు పాపల్లి, పరడా, తొండలోవాయి, నారగూడెం, కురుమర్తి, ఈదులూరు మత్స్య శాఖ సభ్యులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

నార్కట్‌పల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త



మండలంలోని పోతినేని పల్లి గ్రామంలో ఇటీవలి మృతి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త ఆదిమల్ల మహేశ్ కుటుంబ సభ్యులకు మరియు ప్రమాదవశాత్తు ద్విచక్రవాహనం నుండి కింద పడి గాయపడిన కంబాలపల్లి లింగయ్య కుటుంబాలకు నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అందించిన ఆర్థిక సహాయం రూ.40,000లను ఆయా కుటుంబ సభ్యులకు స్థానిక నాయకులు ఆదిమల్ల నర్సింహ్మ, కోఆప్షన్ సభ్యులు అలుగుబెల్లి పిచ్చిరెడ్డి, వార్డు సభ్యులు కంబాలపల్లి లింగయ్య , భీంపాక నర్సింహ్మ, భంపాక సైదులు, నగేష్, బక్కతట్ల వెంకటేష్, ఆదిమల్ల గణేష్, కంబాలపల్లి శంకరయ్య తదితరులు అందజేశారు.

## విశ్రాంత టీచర్‌కు ఎమ్మెల్యే చిరుమర్తి ఘననివాళి

చిట్యాల, అక్టోబర్ 11 ప్రభాతవార్త



మున్సిపాలిటీలోని పదవవార్డుకు రిటైర్డ్ టీచర్ రావు సుధాకర్‌రావు అనారోగ్యంతో మరణించడంతో మృతదేహానికి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుధాకర్‌రావు కుటుంబసభ్యులను పరామర్శించారు.సుధాకర్‌రావు కుటుంబసభ్యులను పరామర్శించారు.సిలివేరు శేఖర్ దాసరి నరసింహ, కోనేటి కృష్ణ తదితరులు ఉన్నారు.

## ఎన్నికల నియామవళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు



**తుంగతుర్తి 11 ప్రభాతవార్త :** ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని ఎన్నికల నియామవళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని తుంగతుర్తి ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఎన్నికల నిర్వహణపై వివిధ రాజకీయ పార్టీల నాయకులతో పాటు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏ రాజకీయ పార్టీ అయినా అనుమతులు లేకుండా ధర్నాలు, రాస్తారోకోలతో పాటు నిరసన కార్యక్రమాలు చేపడితే వారిపై చర్యలు తప్పవని అన్నారు. నియోజకవర్గంలో స్వేచ్ఛగా ఎన్నికల నిర్వహణ కోసం అన్ని రాజకీయ పార్టీలు ప్రజలు సహకరించాలన్నారు. వివిధ రాజకీయ పార్టీలు ఎన్నికల సందర్భంగా ఓటర్లను ప్రభావితం చేసే డబ్బు, మద్యం ఇతర వస్తువులు పంపిణీ చేస్తే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇలాంటి సమాచారాన్ని 1950 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయాలన్నారు. నియోజకవర్గంలో 326 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయడంతో పాటు అందులో కొన్ని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించామన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు సజావుగా జరిగేలా పటిష్టమైన చర్యలు తీసుకోవడంతో పాటు పటిష్టమైన భద్రత ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌లో నిరంతరం పోలీస్ నిఘా నీడలో పర్యవేక్షణ జరుగుతుందన్నారు. దీనికోసం ఫ్లయింగ్ స్క్వాడ్‌తో పాటు ఇతర టీంలను నియమించామని అన్నారు. ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు మాత్రమే ప్రచారం చేసుకోవాలని అనుమతి లేకుండా మైకులు వినియోగించకూడదని అన్నారు. నియోజకవర్గంలో 2 లక్షల 48 వేల 556 ఓటర్లుగా నమోదై ఉన్నారని తెలిపారు. ఇందులో 1,24 వేల 726 పురుష ఓటర్లు కాగా ఒక లక్ష 23 వేల 722 మంది స్త్రీ ఓటర్లు ఉన్నారని అన్నారు. ఓటు హక్కు కలిగిన ప్రతి వ్యక్తి ప్రజాస్వామ్య బద్ధంగా స్వేచ్ఛగా ఓటు వేసేందుకు తగిన ఏర్పాట్లు చేశామన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఖచ్చితంగా నామినేషన్ మొదలుకొని ఓట్ల లెక్కింపు వరకు అయ్యే ఖర్చులను రిటర్నింగ్ అధికారులకు ప్రతి అభ్యర్థి సమర్పించాలన్నారు. పోటీ చేసే అభ్యర్థుల ఖర్చుల వివరాలు ఎప్పటికప్పుడు ఎన్నికల సిబ్బంది నమోదు చేస్తారన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున 50 వేలకు మించి నగదు తీసుకెళ్లరాదని అంతకుమించి తీసుకెళ్తే అట్టి డబ్బులు సీజ్ చేస్తామని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు నవంబర్ మూడో తేదిన నోటీఫికేషన్ వెలువడనుందని అన్నారు. షెడ్యూల్ ప్రకారం నవంబర్ 30న ఎన్నికలు జరుగుతున్నాయని అన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి యాదగిరిరెడ్డి, డిఎస్‌పి రవికుమార్, వివిధ పార్టీల రాజకీయ నాయకులత్సోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధికి ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు



**హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 11 ప్రభాతవార్త :** సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, రాష్ట్ర, నియోజకవర్గ అభివృద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో హుజూర్‌నగర్ మున్సిపాల్టీ పరిధిలోని 14వ వార్డుకు చెందిన కాంగ్రెస్, సిపిఎం పార్టీలకు చెందిన 24 కుటుంబాలు బిఆర్ఎస్‌లో చేరడం జరిగింది. బిఆర్ఎస్‌లో చేరిన నాయకులను, కార్యకర్తలకు గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ హుజూర్‌నగర్ నియోజకవర్గంతోపాటు రాష్ట్రంలో గత తొమ్మిదేళ్లుగా కొనసాగుతున్న అభివృద్ధికి ఇతర పార్టీల నుంచి ఆగకుండా వలసలు కొనసాగుతున్నాయన్నారు. నాయకులు, కార్యకర్తలు అందరు కలిసి కట్టుగా పని చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. పేదల అభ్యున్నతికి బిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలో నడిపించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నామన్నారు. బిఆర్ఎస్‌లో చేరిన ప్రతి కార్యకర్త క్రమశిక్షణ, నిబద్ధతతో హుజూర్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధిలో భాగసామ్యం కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు అమర్‌నాద్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అమర్‌గౌడ్, ఇందిరాల అనిత రామకృష్ణ, సోమగాని ప్రదీప్, అల్వాల నరేష్, మామిడి వసంత్, కొల్లపూడి చంటి, శిగ సత్యనారాయణ, బండి నాగేశ్వరరావు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### వాహనాల తనిఖీల్లో రూ.7,30,000 పట్టివేత

**అనంతగిరి, ప్రభాతవార్త :**

అనంతగిరి పోలీసులు బుధవారం తమ్మర గ్రామం వద్ద ఖమ్మం కోదాడ రోడ్డుపై వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా తమ్మర నుండి సిరి రైస్‌మిల్ వ్యక్తి అయిన చింతకుంట్ల కోటేశ్వరరావు తన వాహనంలో రూ.7,30,000లు తరలిస్తుండగా పట్టుకున్నారు. ఆ నగదును విచారణ నిమిత్తం ఫ్లయింగ్ స్క్వాడ్‌కు అప్పగించినట్లు అనంతగిరి ఎస్ఐ తెలిపారు.



## మోత్కూర్ మున్సిపల్‌లో బీజేపీకి భారీ షాక్



**మోత్కూర్ ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బుధవారం తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్ కుమార్ సమక్షంలో మోత్కూరు మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు బయ్యని రాజు బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ కిశోర్ కుమార్ బయ్యని రాజుకి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రజా వ్యతిరేక, రైతు వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న బీజేపీని వన్యతిరేకిస్తూ రెండు రోజుల క్రితం బీజేపీ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, మున్సిపాలిటీ అధ్యక్ష పదవికి రాజీనామా చేసి, తెలంగాణ ప్రజా సంక్షేమం కోసం బీఆర్ఎస్‌లో చేరిన బయ్యని రాజుని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. బయ్యని రాజు ఆధ్వర్యంలో బీజేపీలో చేరిన మోత్కూర్ మున్సిపల్ ఉపాధ్యక్షులు నిలిగొండడ సైదులు, బూత్ అధ్యక్షులు మామిడాల యాకేశ్, పంజాల శ్రీను, కొప్పుల మధుసూదన్ రెడ్డి, నిలిగొండ కృష్ణ, దొంతోజు సోమలింగా చారి, బాబు, మాశెట్టి ప్రవీణ్‌లను పార్టీలోకి ఎమ్మెల్యే స్వయంగా గులాబీ జెండా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ తీపిరెడ్డి మేఘారెడ్డి, కొనతం యాకూబ్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు బొద్దుపల్లి కళ్యాణ్ చక్రవర్తి, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ గుట్టం లక్ష్మీ నరసింహా రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు పటిష్టమైన భద్రత ఏర్పాట్లు

### అధికారులు ఎలాంటి పొరపాట్లు లేకుండా చూడాలి

### రాచకొండ సీపీ డిఎస్ చౌహాన్ ఐపిఎస్



**భువనగిరి ప్రభాతవార్త :** త్వరలో ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని రాచకొండ సీపీ డిఎస్ చౌహాన్ ఐపిఎస్ పోలీసు సిబ్బందితో బుధవారం ఉప్పల్ ట్రాఫిక్ డీసీపీ ఆఫీస్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం సీపీ అధికారలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..రాష్ట్రంలో అసెంబ్లీ ఎలక్షన్ కోసం నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో ఎన్నికల సంఘం నియంత్రణలో క్రమశిక్షణకు లోబడి పని చేయాలనీ, ఎన్నికలను ఎటువంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని రాచకొండ సీపీ అన్నారు. ఎన్నికలను సంబంధించి ప్రతి అంశంపై అధికారులు సంపూర్ణ పరిజ్ఞానం కలిగి ఉండాలని, ఒకటికి రెండుసార్లు విషయాలు తెలుసుకొని పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. అధికారులు సంబంధిత పోలీస్ స్టేషన్‌లో పరిధిలోని పోలింగ్ కేంద్రాలపై పూర్తిగా అవగాహన కలిగి ఉండి, పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులు సిబ్బంది క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉండాలని ఎన్నికల విధులకు ఆటంకం కలిగించేలా ప్రవర్తించే వ్యక్తుల మీద నిఘా వేసి ఉంచాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, వల్నరబుల్ పోలింగ్ ప్రాంతాల గుర్తింపు పట్ల స్పష్టతతో ఉండాలని ఎన్నికల నిర్వహణ పరికరాలు తీసుకెళ్లే రూట్ చెక్ చేసుకోవాలని పేర్కొన్నారు. చెక్‌పోస్ట్‌ల వద్ద ప్రతిష్ట భద్రత ఏర్పాటు చేయాలని మరియు అధికారులు సిబ్బంది సమన్వయంతో పని చేయాలని సూచించారు. అత్యవసరం ఉన్న పోలింగ్ స్టేషన్ ప్రాంతాలలో సిసి కెమెరాలు ఏర్పాటు, పోలింగ్ స్టేషన్‌లో మౌలిక సదుపాయాల ఏర్పాటు ముందుగానే చూసుకోవాలని, ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో పనిచేయాలని, ఇంతకు ముందు ఎలక్షన్స్ సమయంలో ఎదురైన సమస్యలను సృష్టించిన వారిపై పూర్తి నిఘా ఉంచాలని, రౌడీ షీటర్స్‌ను, సస్పెక్ట్ షీట్ ఉన్నవారిని బైండోవర్ చేయాలని తెలిపారు. ఎన్నికల సమయంలోలా అండ్ ఆర్డర్ సమస్య, గొడవలు సృష్టంచే అవకాశం ఉన్న సోషల్ మీడియా సందేశాలు, వీడియోలు వైరల్ చేసే విషయాలు, చిన్న విషయాలైన ఉన్నత అధికారులకు సమాచారం అందించాలని, సిబ్బంది ఎల్లప్పుడూ అలర్ట్‌గా ఉండేలా చూడాలని సమస్యాత్మక గ్రామాలను విధిగా పర్యటిస్తూ అట్టి గ్రామాలపై దృష్టిసారించాలని తెలిపారు. ఈ సమావేశంలో జాయింట్ సీపీ అంబర్ కిషోర్ ఐపీఎస్, యాదాద్రి డీసీపీ రాజేష్ చంద్ర ఐపీఎస్, రాచకొండ ట్రాఫిక్ డిసిపి 1 అభిషేక్ మహంతి ఐపీఎస్, మల్కాజిగిరి డీసీపీ దరావత్ జానకి ఐపిఎస్, ఎస్ఓటి డిసిపి 1 గిరిధర్ ఐపీఎస్, మహేశ్వరం బిసిపి శ్రీనివాస్ ఐపీఎస్, ఎస్బీ డీసీపీ బాలస్వామి ఐపిఎస్, డీసిపి సైబర్ క్రైమ్ అనురాధ ఐపీఎస్, బీసీపీ అడ్మిన్ ఇందిరా, ఎల్బి నగర్ డీసిపి సాయిశ్రీ, ట్రాఫిక్ డీసీపీ 2 శ్రీనివాసులు, ఉమెన్ సేఫ్టీ డీసీపీ ఉషా విశ్వనాథ్, డీసీపీ క్రైమ్ అరవింద్, అడిషనల్ డీసీపీలు పాల్గొన్నారు.





# ఏకతాటిపైకి భువనగిరి కాంగ్రెస్ నేతలు..?





## ముఖ్య నాయకయుల సమావేశం

**బీబీనగర్, అక్టోబర్ 11 పభాతవార్త** : భువనగిరి నియోజకవర్గలో భువనగిరి ఖిల్లాపై ఈ సారి కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని సంపల్పంతో నియోకవర్గంలోని నాయకులంతా ఒక్క తాటిపైకి వచ్చి ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తుంది. గత కొంత కాలంగా భువనగిరి నియోజకవర్గం బిసి సామాజిక వర్గానికి కేటాయించాలని బీబీనగర్ మండలానికి చెందిన పంజాల రామాంజనేయులుగౌడ్ అదే విధంగా భువనగిరి మండలంకు చెందిన పచ్చిమట్ల శివరాజ్‌గౌడ్, ప్రమోద్‌కుమార్, తంగెళ్లపల్లి రవికుమార్‌లు ప్రయత్నాలు కొనసాగిస్తుండగా, బిజెపి నుంచి కాంగ్రెస్‌లో చేరిన జిట్టా బాలక్రిష్ణారెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి మరోవైపు ప్రయత్నాలు కొనసాగించారు. ఇదిలా ఉండగా భువనగిరి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా కొనసాగుతున్న కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి కాంగ్రెస్‌ను వీడి బిఆర్ఎస్‌లో చేరి రెండు నెలల లోపు తిరిగి రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.. దాదాపుగా నియోజవకర్గ టికెట్ కుంభం అనిల్‌కుమార్‌రెడ్డికి కేటాయిస్తున్నట్లు సమాచారం. కానీ భువనగిరి నియోజవకర్గం టికెట్ను అధిష్టానం ఎవ్వరికి కేటాయించపు చేసినా అందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీ అభ్యర్థిని గెలిపించేందుకు సన్నద్ధమౌతున్నారని సమాచారం. నియోకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో అసమ్మతి వర్గానికి తెరదింపి కాంగ్రెస్ నాయకయులు ఒక్క తాటిపైకి వచ్చే ప్రయత్నాలు కొనసాగిస్తున్నాయని తెలిసింది. తాజాగా మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఇదిలా ఉండగా కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి వలిగొండ మండలంలో మండల కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశానికి హాజరు కాలేదు. ఈ సమావేశానికి ఆయన తప్ప మిగతగా నియోజవకర్గంకు చెందిన ముఖ్య నాయకులంతా హాజరయ్యారు. త్వరలోనే నియోజకవర్గ టికెట్ కోసం ప్రయత్నాలు చేసిన నాయకులతో పాటు నియోజక్గంలోని ముఖ్య నాయకుల సమావేశం జరుపుకోనున్నట్లు కాంగ్రెస్ ముఖ్య నేత ఒకరు తెలిపారు. ఒకవేళ భువనగిరిలో కాంగ్రెస్ నాయకులంతా ఒక్కతాటిపైకి వస్తే కాంగ్రెస్ గెలుపు ఖాయమని కాంగ్రెస్ వర్గాలు చర్చించుకుంటున్నాయి. ఇదే సమయంలో ప్రత్యర్థులు ఇబ్బందులు ఎదుర్కొక తప్పదని అంటున్నారు. ఏది ఏమైనా ఈ సారి నియోజవకర్గంలో పోరు రసవత్తరంగా మారుతున్నది.

# మట్టపల్లిలో నేటి నుండి పవిత్రోత్సవాలు



**మఠంపల్లి అక్టోబర్ 11 ప్రభాతవార్త** : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో నేటి నుండి 15వ తేది వరకు పవిత్రోత్సవాలను నిర్వహించేందుకు ఆలయ పాలకవర్గం వారు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. శ్రీరాజ్యలక్ష్మి, చెంచులక్ష్మి, భక్త ప్రహ్లాద సహిత యోగానంద లక్ష్మినరసింహస్వామి వారికి ప్రయాహ్నిక దీక్షగా వైఖా నస శాస్త్రానుసారం ఈనెల 12 నుండి 15వ తేది వరకు పవిత్రోత్సవాలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించేందుకు ఏర్పాటు ్ల పూర్తయ్యాయి. యాజ్ఞీక నిర్వహణ ఆగమ ప్రవర బొర్రా వాసుదేవాచార్యులు ఆధ్వర్యంలో పవిత్రోత్సవాలు నిర్వహించనున్నారు. గురువారం పవిత్రోత్సవాల ప్రారంభం సందర్భంగా అంకురారోపణలు, 13వ తేదీన అగ్నిప్రతిష్టాపన, పవిత్రములకు శుద్ధి, ది.14వ తేదీన పవిత్రారోపణము, మహా శాంతిహోమం, ది.15న పూర్ణాహుతి, పవిత్ర విసర్జనోత్సవం, శాంతి కళ్యాణ మహోత్సవములు, ప్రత్యేక పూజా కార్య క్రమాలు జరగనున్నాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని తరించాలని ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్ తెలిపారు.

# ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా పాటించాలి

**– నియోజకవర్గంలో 263 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు**

**– రిటర్నింగ్ అధికారి, అర్డీఓ చెన్నయ్య**



**మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 11 ప్రభాతవార్త :** ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుకు వచ్చిందని..ఇక నుంచి పార్టీల అభ్యర్థులు తప్పని సరిగా పాటించాలని, ఎన్నికల నిబంధనలకు లోబడి వ్యవహరించాల్సి ఉంటుందని మిర్యాలగూడ అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, అర్డీఓ చెన్నయ్య తెలిపారు. బుధవారం అర్డీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ నవంబర్ 3న జారీ చేస్తామని అ రోజు నుంచే నామినేషన్ ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు. నవంబర్ 10 వరకు నామినేషన్లను స్వీకరించడం జరుగుతుందన్నారు. నవంబర్ 13న నామినేషన్ల పరిశీలన చేస్తామని, నవంబర్ 15 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంటుందని, నవంబర్ 15న సాయంత్రం పోటీ చేసే అభ్యర్థులకు గుర్తులు కేటాయించడం జరుగుతుందన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో పురుషులు 1,11.169, మహిళలు 1.14,434, థర్డ్ జెండర్ 23 మొత్తం ఓటర్లు 2.25,625 ఉన్నారని తెలిపారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో 263 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, మాడ్గులపల్లి మండలంలో 20 కేంద్రాలు, వేములపల్లి-25 పోలింగ్ కేంద్రాలు, దామరచర్ల-47 పోలింగ్ కేంద్రాలు, అడవిదేవులపల్లి మండలంలో 17 పోలింగ్ కేంద్రాలు, మిర్యాలగూడ మండలం, పట్టణంలో 154 పోలింగ్ కేంద్రాలను కలుపుకొని మొత్తం 263 కేంద్రాలను ఏర్పాటు చేశామని, అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌళిక సౌకర్యాలను కల్పించడం జరిగిందన్నారు. తనిఖీలు చేసేందుకు ఎఫ్ఎసి మూడు టీములు(9బృందాలు), ఎంసిసి 3 టీమ్‌లు, 6 ఎస్ఎస్‌టి టీమ్‌లు 1 వివిస్టి టీమ్, 1 వీడియో టీమ్, 1 అకౌంటెంట్ టీమ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి తహశీల్దార్ హరిబాబు, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ కల్పన, సీనియర్ అసిస్టెంట్ జాన్‌షరీఫ్‌లున్నారు.

# గులాబీ తీర్థం పుచ్చుకున్న బిల్యా నాయక్




**దేవరకొండ ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల తేదీలు ఖరారు కావడంతో ఒక్కసారిగా కాంగ్రెస్ పార్టీకి ఊహించని షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన టీపీసీసీ సభ్యులు, దేవరకొండ సీనియర్ నాయకులు కేతావత్ బిల్యా నాయక్ బుధవారం విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రామావత్ రవీంద్ర కుమార్ ఆధ్వర్యంలో ఆయన అనుచరులతోపాటు దేవరకొండ నియోజకవర్గంలో దాదాపు 5000 మంది నాయకులు, కార్యకర్తలు హైదరాబాదులోని కేటీఆర్ సమక్షంలో గులాబీ తీర్థం పుచ్చుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బిల్యా నాయక్ మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడలేని విధంగా కేసీఆర్ రైతుల సంక్షేమ పథకాలతోపాటు, తెలంగాణ ప్రజల కోసం అనేక పథకాలు ప్రవేశ పెడుతున్నారని, దేవరకొండ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో చరిత్రలో నిలిచిపోయే విధంగా జరుగుతున్న అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లో చేరినట్లు ఆయన తెలిపారు. టీపీసీసీ సభ్యులుగా, కాంగ్రెస్ దేవరకొండ నియోజకవర్గ సీనియర్ నాయకులుగా ఉన్న బిల్యా నాయక్ కాంగ్రెస్ పార్టీ తీరుపై ఆసంతృప్తి వ్యక్తం చేస్తూ రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కష్టపడ్డ బిల్యానాయక్ బీఆర్ఎస్‌లో చేరడం కాంగ్రెస్‌కు ఊహించని షాక్ అనే చెప్పాలి. ఈ కార్యక్రమంలో బిల్యా నాయక్ అనుచరులు, నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.



# ఆర్టీసీ ప్రయాణికులకు ప్రైజ్ మనీ: డిఎం శ్రీనివాస్



**తుర్కపల్లి ప్రభాతవార్త:**

నల్లగొండ ఆర్టిస్ట్ రివిజన్ పరిధిలో దసరా పండుగ సందర్భంగా ప్రయాణికులకు పారితోషకం అందిస్తున్నట్లు యాదగిరిగుట్ట డిఎం డి.శ్రీనివాస్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 21 నుండి 23 వరకు, 28 నుండి 30 తదీల మధ్య ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే ప్రతి పౌరుడు ముందస్తు టికెట్ బుక్ చేసుకున్నావారు, వారి ప్రయాణం అనతరం టికెట్ వెనకాల పేరు అడ్రస్ రాసి బస్టాండ్ డ్రా బాక్స్‌లో వేయాలని కోరారు. పారితోషకం 11 లక్షల ప్రైజ్ మనీ 110 మందికి అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# బాల్య వివాహాల నిరోదానికి ప్రతిజ్ఞ పూనుదాం


అంగన్‌వాడీ టీచర్ అరుణ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 11 ప్రభాతవార్త

ఆరోగ్యకరమైన సమాజ స్థాపన, ఆడపిల్లల సంరక్షణ కొరకు బాల్య వివాహాలను నిరోదిద్దామని మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ మమత అన్నారు. బుధవారం స్థానిక గాంధీనగర్ సెక్టార్ పరిధిలో నిర్వహించిన అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడ పిల్లల విద్య చట్టాలు, బాల్యవివాహాలు జరిగే అనర్థాలు, తదితర అంశాలపై వారికి అవగాహన కల్పించారు. అనంతరం బాల్య వివాహాల్ని నిరోదిద్దామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రేవతి, అంగన్‌వాడీ టీచర్ అరుణ తదితరులు పాల్గొన్నారు.




## చెక్ పోస్ట్ లలో నిఘా, కలెక్టర్ యస్. వెంకట్రావ్

సూర్యాపేట అక్టోబర్ 11 ప్రభాతవార్త ;




ఎన్నికల షెడ్యూల్ విడుదల అవడంతో జిల్లాలో ఏర్పాటు చేసిన అన్ని టీం లు నిబద్ధతతో కలసి పనిచేస్తూ రోజు వారి నివేదికలను అందించాలని జిల్లా కలెక్టర్ యస్. వెంకట్రావ్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్సు హాల్ లో ఇంటిలెజెన్సీ కమిటీ సమావేశంలో యస్.పి. రాజేంద్ర ప్రసాద్ తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అక్రమ మద్యం, నగదు పై గట్టి నిఘా ఉంచాలని, పట్టుకున్న నగదు జమకు సత్వరమే అకౌంట్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. 5 లక్షల విత్ డ్రాలను నిరంతరం పరిశీలించి నివేదికలు అందించాలని ఆదేశించారు. చెక్ పోస్ట్ లలో నిఘా పెంచి ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని నగదు దొరికితే ఏర్పాటు చేసిన గ్రీన్ కమిటీ కి అన్ని ఆధారాలతో సమర్పించాలని అలాగే 50 లక్షలు దొరికితే వెంటనే సీజ్ చేయాలని సూచించారు. అక్రమ మద్యం , నల్ల బెల్లం, నాటు సారా పై గట్టి నిఘా ఉంచి నిరంతర తనిఖీలు చేపట్టాలని పట్టుబడిన వాహనాలను సీజ్ చేయాలని సూచించారు. అక్కౌంట్ బదిలీలను అలాగే లావాదేవీలు నిరంతర పరిశీలన చేయాలని బ్యాంక్ అధికారులను ఆదేశించారు. ప్రతి రోజు వాణిజ్య పరమైన లావాదేవీలపై నిరంతరం నిఘా ఉంచాలని , గృహోపకరణ గోదాం లపై తనిఖీలు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఆదనపు కలెక్టర్ సి.హెచ్. ప్రియాంక, ఆదనపు యస్.పి. నాగేశ్వర రావు, ఏజియం జ్యోతి, చెస్ట్ బ్యాంక్ మేనేజర్ దినేష్ కుమార్, పర్యవేక్షకులు అనిత, ఎల్ డి యం బాపూజీ, డి.టి.ఓ రవి కుమార్, డి.సి.ఓ శ్రీధర్, సి.టి.ఓ యాదగిరి, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ టికెట్ కాంగ్రెస్‌కే

మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 11 ప్రభాతవార్త



మిర్యాలగూడ అసెంబ్లీ టికెట్ కాంగ్రెస్ పార్టీకే కేటాయించే అవకాశాలు ఉన్నాయని ఆ పార్టీ యువ, బిసి నాయకులు చల్ల తేజ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కమ్యూనిస్టులతో కాంగ్రెస్ పార్టీ అవగాహన ఉన్నప్పటికీ మిర్యాలగూడ టికెట్‌ను కాంగ్రెస్‌పార్టీకే కేటాయించే అవకాశాలు ఉన్నట్లు ఆయన తెలిపారు. మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ టికెట్ అధిష్టానం ఎవరికి ఇచ్చినా కార్యకర్తలు శక్తివంచన లేకుండా కృషి చేసి గెలిపించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ హామీలపై మిర్యాలగూడ నియోజకవర్గంలో ఆ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. ఆరు గ్యారెంటీ హామీలపై ప్రచారానికి ముందుగా నియోజకవర్గ ముఖ్యకార్యకర్తల సమావేశాన్ని నిర్వహించిన అనంతరం ప్రచారాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో కాంగ్రెస్ అధిష్టానం ఆదేశాల మేరకు తాను ఆరుగ్యారంటీ హామీలను గ్రామ గ్రామానికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

నిడమనూరు, అక్టోబర్ 11 ప్రభాతవార్త



మండల పరిధిలోని ముప్పారం గ్రామానికి చెందిన మునగ చిన్న లింగ యాదవ్, ఒర్సు లింగయ్యలు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు కుందూరు జయవీర్‌రెడ్డి సమక్షంలో బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జయవీర్‌రెడ్డి వారికి కాంగ్రెస్ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంకతి సత్యం, మాజీ ఎంపిపి అంకతి వెంకటరమణ, జిల్లా నాయకులు ఉన్నం చిన్నవీరయ్య, మండల యువజన అధ్యక్షులు నర్సింగ్ విజయ్‌కుమార్, మాజీ సర్పంచ్ ఆలంపల్లి మైసయ్య, ముప్పారం చేపల చెరువు చైర్మన్ కోట్ల సైదయ్య, మాజీ గ్రామ కమిటీ అధ్యక్షుడు దారం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ వ్యవసాయాధికారిణిగా సరిత

మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 11 ప్రభాతవార్త



మిర్యాలగూడ వ్యవసాయాధికారిణిగా గుర్రం సరిత బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఇక్కడ పనిచేసిన వ్యవసాయాధికారిణి సేవ్లీగ్రాఫ్ బదిలీపై నల్లగొండకు వెళ్లగా ఆమె స్థానంలో హాలియా వ్యవసాయ డివిజన్ కార్యాలయంలో సాంకేతిక అధికారిగా పనిచేస్తున్న గుర్రం సరిత మిర్యాలగూడ వ్యవసాయాధికారిణిగా అదనపు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అందరి సహకారంతో వ్యవ సా యరంగం అభివృద్ధి, రైతుల సంక్షేమం కొరకు పని చేస్తానన్నారు. ఆమెను విస్తరణాధికారులు అజ్మీరా సైదులు, షఫీ, రమేష్, హిమబిందు, స్వప్నరెడ్డిలు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## స్కాలర్‌షిప్‌కు ఆదర్శ పాఠశాల విద్యార్థుల ఎంపిక

నిడమనూరు, అక్టోబర్ 11 ప్రభాతవార్త



స్థానిక ఆదర్శ పాఠశాలలో 2022-23 విద్యా సంవత్సరంలో ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో బైపిసి విభాగంలో విద్య నభ్యసించిన కొప్పెర రమ్య, గాదె అంజ లి , యండ్రు మనూష, క్యాస ఇ ందులు కేంద్ర ప్రభుత్వ ఆ ధ్వర్యంలోని మానవ వనరుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అందించే స్కాలర్‌షిప్‌కు ఎంపిక య్యారని పాఠశాల ప్రిన్సిపాల్ రంజిత బుధవారం ఒక ప్రక టనలో తెలిపారు. ఎంపిక అయిన విద్యార్థులకు డిగ్రీ స్థాయిలో సంవత్సరానికి రూ.10 వేలు, పీజీ స్థాయిలో సంవత్సరానికి రూ. 20 వేలు స్కాలర్‌షిప్ అందనుందని పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు.

## బీర్ల ఐలయ్యను కలిసిన నాయకులు

మోటకొండూర్ ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పిసిసి ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్యను యాదగిరిగుట్టలో బుధవారం ఆయన నివాసంలో మండలానికి చెందిన నూతనంగా జిల్లా కమిటీ బాధ్యతలు తీసుకున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పచ్చిమట్ల మదర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు గంగాపురం మల్లేష్, నెమ్మాని సుబ్రహ్మణ్యం, వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి మహేందర్ కలిశారు. అనంతరం బీర్ల ఐలయ్య వారిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బోయిని

## పోలింగ్ కేంద్రాల పరిశీలన

త్రిపురారం, అక్టోబర్ 11 ప్రభాతవార్త



సాధారణ ఎన్నికల్లో భాగంగా మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల నిర్వహణకు అవసరమైన మౌళిక వసతుల ఏర్పాట్లను బుధవారం తహశీల్దార్ గాజుల ప్రమీల పరిశీలించారు. మండలకేంద్రంతో పాటు అప్ప ల మ్మగూడెం,మర్రిగూడెం, ఘం టారావు క్యాంపు, అంజనపల్లి తదితర పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడి ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా స్థానిక బూత్‌స్థాయి అధికారులకు పలు సూచనలు చేశారు. ఆమె వెంట నాయబ్ తహశీల్దార్ గాదె సైదులు, ఎంఆర్ఐ గుండెబోయిన సైదులుయాదవ్, బిఎల్ఓలున్నారు.

## వాహనాల తనిఖీలు

కొండమల్లేపల్లి 11 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన పోలీస్ పికెటింగ్‌లో భాగంగా ఎన్నికల కోడ్ దృష్ట్యా వాహనాలను తనిఖీ చేశారు. ప్రైవేట్ వాహనాలలో హైదరాబాదు నుండి మాల్యాపురంకు వెళ్తున్న ఓ కారులో రూ.88 వేలు, మరో కారు హైదరాబాదు నుండి మాల్యాపురం వెళ్తున్న వ్యక్తి వద్ద పది తులాల బంగారాన్ని సీజ్ చేసినట్లు ఎస్ఐ వీరబాబు తెలిపారు. ఈ తనిఖీలలో డిటి ప్రశాంత్‌కుమార్, ఆర్ఐ శ్రీనివాస్‌రెడ్డి, ఏఎస్ఐ ఆంజనేయులు, కానిస్టేబుల్ వెంకటకృష్ణ, బాలాజీ తదితరులు ఉన్నారు.

## బిజెపి పార్టీ శ్రేణులు గెలుపుకు సమిష్టి కృషి

మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 11 ప్రభాతవార్త

మిర్యాలగూడ నియోజకవర్గంలో బిజెపి గెలుపుకు పార్టీ శ్రేణులు సమిష్టిగా కృషి చేయాలని కేంద్ర వ్యవసాయ రైతు సంక్షేమశాఖ మంత్రి, జిల్లా ఎన్నికల పరిశీలకులు శోభకరంద్లాజే అన్నారు. బుధవారం పార్టీ నియోజకవర్గ సమా వేశంలో ఆమె మాట్లాడుతూ మిర్యా లగూడలోని పార్టీ పటిష్టంగా ఉన్నట్లు తన దృష్టికి వచ్చిందని, అసెంబ్లీ ఎన్నికలకు టికెట్ ఇచ్చే విషయం కేంద్ర కమిటీ నిర్ణయిస్తుందన్నారు. టికెట్ ఎవరికి ఇచ్చిన వారి గెలుపుకు కృషి చేయాలని సూ చిం చారు. కేంద్ర ప్రభు త్వం అమలు చేసిన సంక్షేమం అభివృద్ధి పథకాలు, కేంద్ర ప్రభుత్వ పాలన తీరే బిజెపి గెలుపుకు బాటలు వేయనున్నాయన్నారు. మిర్యా లగూడ అసెంబ్లీ కన్వీనర్ భాణావత్ రతన్‌సింగ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమా వేశంలో ఆంధ్రప్రదేశ్ సంఘటన మంత్రి మధుకరన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి ఉపా ధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షులు కంకణాల శ్రీధర్‌రెడ్డి,జిల్లా ఇంచార్జి ప్రదీప్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాస్‌రావు, కిసాన్‌మోర్చా జాతీయ నాయకులు గోలి మధుసూదన్‌రెడ్డి,బిజెపి రాష్ట్ర



నాయకులు జితేందర్‌రెడ్డి,అసెంబ్లీ ప్రభారి గోపిరెడ్డి ,లచ్చిరెడ్డి,జిల్లా కార్యదర్శి ఎర్ర రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు రేపాల పు రు షో త్తంరెడ్డి,చల్లభట్ల సీతారాంరెడ్డి,కొండేటి సరి తేశ్వర్, పులి విద్యాసాగర్, తుమ్మలపల్లి హ న్మ ంతా రెడ్డి,దొండపాటి వెం కటే ం డ్డి, సా ంబ మూర్తి, కొండల్, నర్సి రెడ్డి, జానకిరాంరెడ్డిలతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికులకు దుస్తుల పంపిణీ

త్రిపురారం, అక్టోబర్ 11 ప్రభాతవార్త



మండలకేంద్రంలోని గ్రామప ంచాయతీ కార్యాలయంలో పా రిశుద్ధ్య కార్మికులకు బుధవారం సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి పంచాయతీ కార్యదర్శి కోడిరెక్క రాజేందర్‌తో కలిసి దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీని పచ్చదనం, పరిశుభ్రతతో పాటు పారిశుద్ధ్య నిర్వహణలో ప్రధాన భూమిక పోషించే పంచాయతీ కార్మికులకు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పిబి శ్రీనివాస్, వార్డు సభ్యులు చిలుముల శ్రీను, యాదయ్య, సుమలత, సునీత, జ్యోతి, చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మిరప తోటలలో సమగ్ర యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన

మోతె, అక్టోబర్ 11, ప్రభాతవార్త: మండలంలోని ఉర్లుగొండ గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లి శాస్త్రవేత్తలు మిరప తోటలో ఆశించే చీడపీడల నివారణ, సమగ్ర యాజమాన్య పద్ధతులపై బుధవారం రావిపాడు, సర్వారం, నరసింహాపురం, నేరేడ వాయి నుంచి వచ్చిన రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కేవీకే ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ బి. లవకుమార్, కేవీకే సస్యరక్షణ శాస్త్రవేత్త డి. ఆదర్శ్ మాట్లాడుతూ రైతులందరూ సామూహికంగా సమగ్ర సస్యరక్షణ చర్యలు పాటించడం వలన, ఇందులో ఆశించే పురుగులను నివారించుకోవచ్చని తెలిపారు. రైతులందరూ కేవలం రసాయన మందులపై ఆధారపడకుండా సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటిస్తే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు పొందవచ్చన్నారు. ప్రస్తుతం మిరపలో తామర పురుగులు, నల్లి, తెల్లదోమ ఆశిస్తుందని వాటి నివారణకు రైతులు ఎకరానికి 50 నుండి 100 జిగురు అట్టలు( పలుపు,నీలం, తెలుగు రంగులు) అమర్చుకోవాలని తెలిపారు. వేపనూనె 10,000 పీపీయం 3 మిల్లీ లీటరు నీటికి కలిపి పిచికారి చేసు కోవాలన్నారు. వాటిని పిచికారి చేసినచో తల్లిపురుగులు, గ్రుడ్లు పెట్ట కుండా నివారిస్తుంది. అ లాగే సోలార్ దీపపు ఎరను అమర్చుకున్నట్లైతే అన్ని రకాల రసం పీల్చే పురుగులు, రెక్కల పురుగులు వెలుతురుకు ఆకర్షింపబడి చనిపోతాయి. తదుపరి వాటి నివారణకు జీవ నియంత్రణ శిలింద్రాలైన బ వేరి యా బాసియానా, వర్టిసీలియమ్ లెకాని 5 మిలీ లీటరు నీటిలో వేప నూనెతో కలిపి పిచికారి చేసుకోవడం ద్వారా పురుగు ఉధృతిని కొంత వరకు తగ్గించుకోవచ్చన్నారు. కేవీకే ఉద్యాన శాస్త్రవేత్త సి హెచ్ నరేష్ మాట్లాడుతూ మిర్చిలో తీసుకోవాలసిన సమగ్ర ఎరువుల యాజమాన్యం, పూత పిందే రాలకుండా తెస్కోవలసిన జాగ్రత్తలపై వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మామిడి అనిత, శాస్త్రవేత్తలు, రైతులు శ్రీ రాములు, నర్సయ్య, శ్రీనివాస్, వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.



# సూర్యాపేట వార్త

## యువజన విభాగం సెక్రటరీ జనరల్‌గా వస్పరి శివకుమార్

ఆలేరు, అక్టోబర్ 11, ప్రభాతవార్త: ఆలేరు నగరపురపాలక సంఘం 6వ వార్డు బహదూర్ పేటకు చెందిన వస్పరి శివ కుమార్‌కు ఆలేరు ని యోజకవర్గం యువజన విభాగం సెక్రటరీ జనరల్ నియోజకవర్గ అధ్యక్షులు గడ్డమీది రవీందర్‌గౌడ్ అధ్యక్షతన డీసీసీబీ ఛైర్మన్ టెస్కాబ్ వైస్ ఛైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి తన నివాసంలో బుధవారం రోజున నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సెక్రటరీ జనరల్ శివకుమార్ మాట్లాడుతూ నాకు సహకరించిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని తెలిపారు. ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి హ్యాట్రిక్ విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు.



## కనకదుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలి

పెన్‌పహాడ్, అక్టోబర్ 11, ప్రభాతవార్త: మండల పరిధిలోని లింగాల గ్రామంలో కనకదుర్గ దేవాలయంలో ఈ నెల 15 నుండి 24 వరకు నిర్వహించే శ్రీ కనకదుర్గాదేవి శరన్నరాత్రి మహోత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ చైర్మన్ కేసిరెడ్డి కోటిరెడ్డి కోరారు. బుధవారం కనకదుర్గ దేవాలయంలో సర్పంచ్ మామిడి వెంకన్న, పురోహితులు సత్యనారాయణ శర్మ, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రుల కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నల్లపు శ్రీనివాస్, మామిడి శ్రీనివాస్, ఏసు రాజు, దుర్గయ్య, గార్లపాటి జగన్‌రెడ్డి, రంగారెడ్డి వెంకటరెడ్డి, నర్సిరెడ్డి, లోడంగి వెంకటేశ్వర్లు, మామిడి చంద్రం, నూకల వెంకటేశ్వర్లు, నల్లపు వెంకటేశ్వర్లు, పాల్వాయి ప్రభాకర్, సలిగంటి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



## నగదు పట్టివేత

ఆలేరు, అక్టోబర్ 11, ప్రభాతవార్త: రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో పోలీసులు వాహనాలను ముమ్మరంగా తనిఖీలు చేస్తున్నారు. ఆలేరు బైపాస్ రోడ్డులో పోలీసులు చెక్‌పోస్టు ఏర్పాటు చేశారు. సాయంత్రం ఎస్ఎస్ఎమ్‌తో కలిసి బుధవారం వాహనాలను తనిఖీలు చేపట్టగా సూర్యాపేట జిల్లా నాగారం మండలం మాచిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మాద సోమరాజు అనే వ్యక్తి 4 లక్షలతో హైదరాబాద్‌లోని వంగిచర్లకు షిఫ్ట్ డిజైర్ కారులో వెళ్తున్నాడు. కాగా చెక్ పోస్టు వద్ద తనిఖీ చేయగా కారులో ఉన్న వ్యక్తి వద్ద నగదును గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అతడి వద్ద ఎలాంటి రశీదులు లేకపోవటంతో సీఐ సురేందర్‌రెడ్డి, ఎస్ఐ వెంకటశ్రీను, నగదును అధికారులకు అందజేసామని తెలిపారు.

## పత్తి క్వింటాకు పది వేలు, వరికి 35 వందలు మద్దతు ధర చెల్లించాలి

ఆలేరు, అక్టోబర్ 11, ప్రభాతవార్త: రైతులు ఆరుకాలం పండించిన పంటను, వేలకు వేలు ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల వద్ద మిత్తీలకు అప్పులు చేసి, పెట్టుబడులు పెట్టిన రైతులు పత్తి పంటకు క్వింటాలుకు పదివేలు, వరి క్వింటాలు 35 వందలు మద్దతు ధర చెల్లించాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్. జనార్దన్, ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిరబోయిన రాజయ్యలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. బుధవారం రోజున తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి బేజాగడి కుమార్, పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. సీత, జిల్లా పీఓడబ్ల్యూ నాయకురాలు తమ్మడి మాదవి, పద్మ శశిరేఖ, తమ్మిడి ఉమా, ప్రజా సంఘాల నాయకులు పిన్నపు రెడ్డి రాఘవరెడ్డి, పద్మ సుదర్శన్, బర్మబాబు, తమ్మడి అంజయ్య, ఇక్కిరి కుమార్, గుండు బిక్షపతి, సాదుల శ్రీకాంత్, కర్రెస్వామి, శిఖిలం వెంకటేష్, ఊరడి రామచంద్రు, కటికమోజు రాములు, కొమ్మిడి గోపాల్‌రెడ్డి, తమ్మడి రమేష్, ఆర్ . ఉదయ్, తమ్మడి మీనయ్య తదితరులు పాల్గొన్నారు.




## పులిశెట్టి మనీష్ కు రాష్ట్రీయ బాల పురస్కార అవార్డు, జిల్లా కలెక్టర్ యస్. వెంకట్రావ్

సూర్యాపేట అక్టోబర్ 11 ప్రభాతవార్త ; ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డు సం 2024 సందర్భంగా సూర్యాపేట జిల్లా నేరేడు చర్ల కు చెందిన పులిశెట్టి మనీష్ కు బాల పురస్కార్ అవార్డు కొరకు సైన్స్ టెక్నాలజీ విభాగం కింద దరఖాస్తు చేసుకొని ఉన్నారని జిల్లా కలెక్టర్ యస్. వెంకట్రావ్ అన్నారు. పోలిశెట్టి మనీష్ నామినేషన్ అప్లికేషన్ ను పరిశీలించి ఆ మోదం తెలపడం జరిగిందని , అభ్యర్థి యొక్క దరఖాస్తును ఎ.ఎం కేర్ ప్రోటల్ అంతర్జాలంలో ఆమోదించడం తో జిల్లా కలెక్టర్ యస్. వెంకట్రావ్ మనీష్ కు అవార్డు లభించే విధంగా ప్రోత్సహించిన మనీష్ తల్లిదండ్రులను కూడా ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు.



## అంతర్జాతీయ బాలికా దినత్సవం

సూర్యాపేట అక్టోబర్ 11 ప్రభాతవార్త ; సూర్యాపేట జిల్లా లోని మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలోని గిరిజన గురుకుల పాఠశాల అయిలాపురం నందు అంతర్జాతీయ బాలిక దినోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమం జిల్లా బాలల పరిరక్షణ అధికారి రవి కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తూ బాలికల విద్యాభివృద్ధి నిజమైన దేశ అభివృద్ధి అని తెలుపుతూ ,బాలల సంక్షేమ కార్యక్రమాలు అయినటువంటి మధ్యాహ్న భోజన పథకం, బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమాల ఆవశ్యకతను అదేవిధంగా బాలికలకు సంబంధించిన చట్టాలు వాటి ఆవశ్యకత ను గురించి వివరించారు.ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాలల సంక్షేమ కమిటీ సూర్యాపేట జిల్లా చైర్పర్సన్ బి. రామ్ రమణారావు ముఖ్యఅతిథిగా పాల్గొని బాలిక విద్య ప్రాముఖ్యతను మరియు బాలికలు ఉన్నతమైన లక్ష్యాలు కల్గి ఉండాలని సోషల్ మీడియా ప్రభావాల పై జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ యొక్క కార్యక్రమంలో గురుకుల పాఠశాల బాలికలు మరియు డాన్స్ కార్యక్రమాలతో అలరించారు. ఈ యొక్క కార్యక్రమంలో బాలల సంక్షేమ కమిటీ సభ్యులు కే .రామిరెడ్డి ,పి.బిక్షం, జి. లింగమ్మ,జీ ధనమ్మ ,బిఆర్‌బి కోఆర్డినేటర్ వెంకటలక్ష్మి , సూర్యాపేట అర్బన్ సిడిపిఓ కిరణ్మయి, స్కూల్ ప్రిన్సిపల్, సిబ్బంది , చైల్డ్ లైన్ సిబ్బంది, స్కూల్ స్టాఫ్ 500 మంది పిల్లలు పాల్గొన్నారు.




## సి ఎల్ పి నేత బట్టి విక్రమార్క వాహనాన్ని తనిఖీచేసిన సూర్యాపేట పోలీసులు

సూర్యాపేట అక్టోబర్ 11 ప్రభాతవార్త ; ఎన్నికల నిబంధనల అమలులో భాగంగా సూర్యాపేట జాతీయ రహదారిపై వాహనాల తనిఖీ చేస్తుండగా హైదరాబాద్ నుండి ఖమ్మం వెళ్తున్న సి ఎల్ పి నేత బట్టి విక్రమార్క వాహనాన్ని సూర్యాపేట టౌన్ సిఐ రాజశేఖర్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది తనిఖీ చేసి ప ంపించారు.



## నియోజకవర్గ బీఆర్ఎస్ యూత్ ప్రధాన కార్యదర్శిగా కర్ణాకర్ నియామకం

తుర్కపల్లి ప్రభాతవార్త: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం బీఆర్ఎస్ యూత్ ప్రధాన కార్యదర్శిగా తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఐరగదిడ్ల కర్ణాకర్‌ను నియమిస్తున్నట్లు డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి తెలిపారు. నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్ గడ్డమీది రవీందర్ గౌడ్, ఆలేరు సోషల్ మీడియా కన్వీనర్ నల్ల శ్రీకాంత్, తుర్కపల్లి మండల సోషల్ మీడియా కన్వీనర్ రాశాల ఐలేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# భువనగిరి ఖిల్లాపై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి

వలిగొండ, ప్రభాతవార్త :
భువనగిరి నియోజకవర్గంలో భువనగిరి ఖిల్లాపై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కలిసికట్టుగా పనిచేయాలని కాంగ్రెస్ శ్రేణులకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో శ్రీదేవీగార్డెన్‌లో ఏర్పాటు ఏసిన మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ .. ఇటీవల పార్టీ మారి మిమ్మలను అయోమయంలో పడవేసిన నాకు కూడా బీఆర్ఎస్ పార్టీలో ఉండాలని లేక కాంగ్రెస్ పార్టీపై అభిమానం, నా అభిమానుల మెసేజ్‌లు చూసి తిరించి నా సొంత గూటికి చేరుకున్నానని, నా ప్రాణం ఉన్నంత వరకు కాంగ్రెస్ పార్టీలోనే ఉంటానని, మీతోనే ఉంటానని అన్నారు ఎన్నడూ కూడా కాంగ్రెస్ పార్టీని, మిమ్మల్ని వీడనని మాట ఇస్తున్నానని అన్నారు. అధిష్టానం బీసీకు, ఎస్సీకు లేదా ఎవ్వరికి సీటు కేటాయించినా నేను అందరికి మద్దతుగా ఉంటానని, అధిష్టానం ఆదేశానుసారం పనిచేసి ప్రతి కార్యకర్త కలిసి పనిచేసి కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పచ్చిమట్ల శివరాజ్‌గౌడ్, ఎంపీపీ నూతి రమేష్‌రాజు, పాశం సత్తిరెడ్డి, కంకల కిష్టయ్య, ఎంపీటీసీలు పల్లెర్ల భాగ్యమ్మరాజు, కుందారల యశోదకొమరయ్య, గూడూరు వెంకటరెడ్డి, బొళ్ళ శ్రీనివాస్, ఎస్కే రసూల్, బెరిదె నాగేశ్వర్, బద్దం సంజీవరెడ్డి, బత్తిని సహదేవ్, గరిసే రవి, కుంభం విద్యాసాగర్‌రెడ్డి, ఎంపీటీసీలు జ్యోతి, నీలం లలిత బాబురావు, కళ్ళెం రాములు, ఎదురుగట్ల నర్సింహ, పర్వతం నర్సింహ, కాసుల వెంకన్న, రాపోలు శ్రీనివాస్, కొడూరు సాయి, సయ్యద్‌బాబా తదితరులు పాల్గొన్నారు.






# రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సునీల్ బదిలీ

మోటకొండూర్ ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని సబ్ రిజిస్టర్ తహసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సునీల్ కుమార్ మంగళవారం బదిలీపై వెళ్లారు. నూతన రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా రమేష్ నాయక్ పదవీ బాధ్యతలను చేపట్టారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది ఆర్ఐ సునీల్‌కుమార్‌కు వీడ్కోలు సందర్భంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సబ్ రిజిస్టర్ తహసిల్దార్ శాంతిలాల్, డిటి సురేష్, సీనియర్ అసిస్టెంట్ ప్రదీప్, కార్యాలయ సిబ్బంది హరిబాబు, గోవర్ధన్, శివకుమార్, చందు, శ్రీకాంత్, సైదులు, సంతోష జగన్, రమేష్, మల్లేష్, వెంకటేష్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళా రిజర్వేషన్లు తక్షణమే అమలు చేయాలి

మోత్కూర్ ప్రభాతవార్త:
కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మహిళా రిజర్వేషన్ బిల్లును తక్షణమే అమలు చేయాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మోత్కూర్‌లో భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్టు) ఆధ్వర్యంలో జరిగిన మోత్కూర్, గుండాల, ఆత్మకూర్(ఎ), అడ్డగూడూర్ మండలాల ప్రాంతీయ రాజకీయ శిక్షణ తరగతులకు ముఖ్యఅతిథి హాజరై మాట్లాడుతూ.. మహిళా రిజర్వేషన్లు అమలు చేయడంలో ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఆర్ఎస్ఎస్ భావజాలంతో ఉన్న బీజేపీ దేశంలో మతోన్మాదాన్ని పెంచి పోషించి కుల, మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ రాజకీయ అవసరాల కోసం తప్ప దేశ ప్రజలను కాపాడే దిశగా పని చేయడం లేదని విమర్శించారు. దేశ వ్యాప్తంగా కుల గణన జరగకుండా, కులాలకు సీట్లు కేటాయించకుండా, మహిళ రిజర్వేషన్లు ఎప్పుడు అమలు చేస్తారో చెప్పకుండా ప్రచార ఆర్భాటం కోసం బిల్లుకు ఆమోదించారు. తప్ప అమలు చేయడంలో ఈ ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, గుండాల సీపీఎం మండల కార్యదర్శి మద్దెపురం రాజు, ఆత్మకూర్ మండల కార్యదర్శి వేముల బిక్షం, అడ్డగూడూర్ మండల కార్యదర్శి బుర్రు అనిల్‌కుమార్, రాచకొండ రాములమ్మ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




# ఎమ్మెల్యే కిశోర్ హ్యాట్రిక్ విజయం ఖాయం

మోత్కూర్ ప్రభాతవార్త:
రానున్న ఎన్నికల్లో తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ ప్రజల ఆశీస్సులతో హ్యాట్రిక్ విజయం సాధించి నియోజకవర్గంలో చరిత్ర తిరగరాయడం ఖాయమని బీఆర్ఎస్ సోషల్ మీడియా మోత్కూర్ మండల ప్రధాన కార్యదర్శి కొల్లు రమేష్ అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఎమ్మెల్యే కిశోర్ కుమార్ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి అండగా ఉంటుండటంతో ఎమ్మెల్యే పనితీరుపై సానుకూలంగా ఉన్నారని తెలిపారు. పార్టీ శ్రేణులంతా కలిసికట్టుగా పనిచేసి తుంగతుర్తిలో జరిగిన అభివృద్ధిని ఎన్నికల ప్రచారంలో ఇంటింటికి వివరించాలని కోరారు. సంక్షేమం, అభివృద్ధిని చూసే ప్రజలు కిశోర్‌కుమార్‌ను రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించారని, ప్రజల ఆశీస్సులతో కిశోర్ హ్యాట్రిక్ గెలుపు ఖాయమన్నారు.



# దత్తాయపల్లి కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ ఎన్నిక

తుర్కపల్లి ప్రభాతవార్త:
తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలో ఆలేరు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో దత్తాయ పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా దేవరుప్పుల బాలయ్య, గాదె యాదగిరి, విసం రాజయ్య, గౌరవ సభ్యులుగా ధ్యానబోయిన మల్లేష్, పల్లపు వెంకటయ్య, అధ్యక్షులుగా దేవరుప్పుల మల్లేష్, యూత్ అధ్యక్షులు ధ్యానబోయిన నవీన్, ఉపాధ్యక్షులుగా కొడారి పరమేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా జిట్టా బాలకృష్ణ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గొప్ప కొండల్ రెడ్డి, కార్యదర్శిగా కొండం వెంకటేష్ గౌడ్, సహాయ కార్యదర్శిగా భువనగిరి మనోజ్, కన్వీనర్‌గా బిక్షపతి చారి, సలహాదారుడుగా కోట కరుణాకర్, సోషల్ మీడియా కన్వీనర్‌గా బిక్షపతి చారి, సలహాదారుడుగా కోట కరుణాకర్, సోషల్ మీడియా కన్వీనర్‌గా ధ్యానబోయిన ప్రవీణ్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీ మాటలతో ప్రజలను మభ్య పెడుతు మోసం చేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే ప్రజలందరికీ న్యాయం జరుగుతుందని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇస్తే ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ ఉండదని తెలిసి కూడా తెలంగాణ ప్రజల మీద ఉన్న ప్రేమతో సోనియా గాంధీ ఇచ్చిందని, అది కేవలం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమైందని అన్నారు. ఒక్కసారి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తామని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్ రెడ్డి, గ్రామ నాయకులు, యువ నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఫ్లెక్సీలు, వాల్ రైటింగ్ తొలగింపు

మోటకొండూర్ ప్రభాతవార్త:



అసెంబ్లీ ఎన్నికల కోడ్ అమలులోనికి రావడంతో ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో ప్రధాన కూడళ్లో రోడ్ల మార్గంలో వివిధ రాజకీయ పార్టీ నాయకుల వాల్ పోస్టర్లు, జెండాలు, వాల్ రైటింగ్, ఫ్లెక్సీలు తొలగిస్తున్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున గోడలపై వాల్ రైటింగ్ ఫ్లెక్సీల్ ఫ్లెక్సీలు రాజకీయనాయకుల పేర్లను రాయకూడదని అధికారులు సూచించారు కావాలని చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఎన్నికల నిబంధనలను పటిష్టంగా అమలు చేయడానికి అన్ని చర్యలు

భువనగిరి ప్రభాతవార్త:
జిల్లాలో ఎన్నికల నిబంధనలు పటిష్టంగా అమలు చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. బుధవారం వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎన్నిసి అనుసరించి జిల్లాలో పబ్లిక్ స్థలాలలో 3025 వాల్ పెయింటింగ్స్, 5440 పోస్టర్స్, 5399 బ్యానర్స్, ఇతర చోట్ల 4504, అలాగే ప్రైవేట్ స్థలాలకు సంబంధించి 1834 వాల్ పెయింటింగ్స్, 1776 పోస్టర్స్, 994 బ్యానర్స్, ఇతర చోట్ల 649 తొలగించడం జరిగిందని ఆయన తెలిపారు. బుధవారం రూ.10వేల విలువ గల మద్యం తయారీకి నిల్వ చేసిన 100 లీటరలన అక్రమ బెల్లం పానకం, లైసెన్సు లేకుండా అమ్ముతున్న రూ.67,500 విలువ గల 900 లీటర్ల కల్లు, అక్రమంగా అమ్ముతున్న రూ.44,395 విలువల 71 లీటర్ల మద్యం స్వాధీనపరచుకోవడం జరిగిందని, 22 మందిని బైండోవర్ చేశామని, అ ందులో ఒకరు ఉల్లం ఘ నకు పాల్పడిన ందున రూ.30వేల జరి మానా విధించడం జరిగిందని తెలిపారు.



# కుర్రారం, సోమవారం గ్రామాలలో మహేంద్ర యువసేన కమిటీ ఎన్నిక

**రాజాపేట ప్రభాతవార్త:**

రాజాపేట మండలం సోమారం, కుర్రారం గ్రామాలలో అధ్యక్షుడు బిల్లకుదురు రాజు ఆధ్వర్యంలో మహేంద్ర యువసేన కమిటీ ఎన్నికలు బుధవారం ఏకగ్రీవంగా జరిగాయి. సోమారం గ్రామ మహేందర్‌రెడ్డి యువసేన మండల అధ్యక్షులు బిల్లకుదురు రాజు, గ్రామ సర్పంచ్ పెరమండ్ల కిషన్‌ల ఆధ్యర్యంలో మహేంద్ర అన్న యువసేన గ్రామ కమిటీ ఏర్పాటు చేశారు. ఇందులో బాగంగా అధ్యక్షులలు జల్లా విజయ్, ఉపాధ్యక్షులు గిరిరాజు స్వామి, ప్రధాన కార్యదర్శి పర్స సిద్ధులు, తవిటి కర్ణాకర్, సెక్రెటరీ నరసింహ చారి, కోశాధికారి చిన్న బాలరాజ్, సోషల్ మీడియా మాదూరి సురేష్, కార్యవర్గ సభ్యులు గిరిరాజ్ బిక్షపతి, చిటిమెల్ల అనిల్‌కుమార్, జంగ బిక్షపతి, జల్ల రాజు, ఎండి.అన్వర్, జల్ల భాను, తవిటి శ్రీనివాస్, బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. కురారం గ్రామంలో మహేంద్రా యువసేన గ్రామ కమిటీ మహేంద్ర యువసేన మండల అధ్యక్షుడు బిల్ల కుదురు రాజు, కుర్రారం గ్రామ అధ్యక్షులు రేకులపల్లె మల్లారెడ్డిల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా అధ్యక్షుడు నంద పాండు, ఉపాధ్యక్షులు రాగుల నరేష్, సెక్రెటరీ జనరల్ చిన్నం సంపత్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కల్ప గురి నందీష్, ప్రధాన కార్యదర్శి పాండవుల ప్రశాంత్, కార్యదర్శి ఎర్రగుంట సునీల్, కోశాధికారి జూకంటి మధుగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మహేంద్ర యువసేన పట్టణ అధ్యక్షులు సిరిపంగ మహేష్, బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు పాలొగ్గన్నారు.



## టిఎమ్మార్పీఎస్ నియోజకవర్గం ఇంఛార్జీగా కన్నూరి బాపు

**మంథని రూరల్ - ప్రభాతవార్త**

తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాటసమితి మంథని నియోజకవర్గం ఇంఛార్జీగా కన్నూరి బాపును నియమిస్తు జిల్లా అద్యక్షుడు పెరక నవీన్ ఉత్తర్వులు జారీ చేశారు. మంథనిలో జరిగిన సమావేశంలో కన్నూరి బాపుకు ఉత్తర్వులు అందించారు. ఈ సమావేశంలో జాతీయ ప్రధానకార్యదర్శి కోంద్ర శంకర్‌మాదిగ, మంథని మండల అద్యక్షుడు కొయ్యు మొండి నాయకులు అక్కపాక సది, అడ్డూరి సమ్మయ్య, శంకర్, వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఇంటి వెనకాలే విడిది చేసిన మక్కాన్‌సింగ్

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

రామగుండం శాసన సభ్యులు, అధికార పార్టీ అభ్యర్థి, పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ ఇంటి వెనకాలే కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ పడుతున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ మంగళవారం రాత్రి విడిది చేశారు. రాత్రి పొద్దు పోయాక కూడా రామగుండం ఎమ్మెల్యే డివిజన్ అంతకు ముందు ఆయన భార్య, అంతకు ముందు కోరుకంటి చందర్ కార్పొరేటర్‌గా ఎన్నికై అక్కడి ప్రజలతో సత్సంబంధాలు కలటిగి ఉన్న ఎమ్మెల్యే సొంత డివిజన్‌లో కూడా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడం ఇక్కడ చర్చనీయాంశంగా మారింది. బుధవారం ఉదయం ఎమ్మెల్యే డివిజన్ నుంచి ప్రారంభం అయిన రాజ్‌ఠాకూర్ ప్రజాదీవెన యాత్ర ఇతర ప్రాంతాలకు కొనసాగింది. కాంగ్రెస్ పార్టీ యాత్రలో ప్రజలు పాల్గొంటున్నారు. ప్రజలను ఉద్దేశించి మక్కాన్‌సింగ్ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీల పథకాలను వివరిస్తున్నారు. ప్రజలను ఆకర్షిణీయమైన ప్రసంగాలు చేస్తున్నట్లు కనపిస్తుంది.

బైండోవర్ల పేరుతో కాంగ్రెస్ నాయకులను భయభ్రాంతులకు గురికాగా చేస్తున్నారు...కాగా రామగుండం నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై అక్రమంగా కేసులు పెట్టి బైండోవర్‌పేరుతో పోలీసులతో బిఆర్ఎస్ నాయకులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని మక్కాన్‌సింగ్ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజలలో పెరుగుతున్న ఆరణ చూసి బిఆర్ఎస్ పార్టీ నాయకులు తట్టుకోలేకపోతున్నారని, ఆయన బిఆర్ఎస్ పార్టీ నాయకులపై విరుచుకుపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల హడావుడి పెద్దపల్లి జిల్లా రామగుండంలో కూడా కొనసాగుతుంది. అందులో భాగంగా రామగుండం నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ప్రజా దీవెన యాత్రతో ప్రజల్లోకి వెళ్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. 6వ రోజుకు చేరుకున్న పాదయాత్రలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరిస్తూ వారితో మమేకం అవుతూ యాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ పాదయాత్రలో ప్రజలు వారి సమస్యల పరిష్కారం కావడం లేదనే విషయాన్ని తమ దృష్టికి తీసుకు వస్తున్నారని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పాలన రామగుండంలో సాగుతుందని అన్నారు. చట్టంలో ఎక్కడా లేని కొత్త కొత్త విధులు, విధానాలు ఇక్కడ పుట్టుకొస్తున్నాయని అన్నారు. రామగుండంలో జరుగుతున్న అక్రమ బైండోవర్‌లను అడ్డుకోవాలని జిల్లా కలెక్టర్ ఎలక్షన్ కమీషన్‌కు రాజ్‌ఠాకూర్ విజ్ఞప్తి చేశారు., ,తదితరులున్నారు.



## జై శ్రీరామ్ ఫౌండేషన్ సాయం

**రాజాపేట ప్రభాతవార్త:**




రాజాపేట గ్రామంలో ఇటీవల మరణించిన శ్రీరాములు మైసయ్య కుటుంబానికి బుధవారం జై శ్రీరామ్ ఫౌండేషన్ తరపున రూ.5వేలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఊట్కూరి అశోక్, దాచేపల్లి రాజు, సంగం మధు, చిగుళ్ల బిరయ్య, చింతల కోటయ్య, చింతల కృష్ణ, కోయ ఉపేందర్, కోయ మధు, సంగం వేణు, సిద్ధులు, ఎర్రగోకుల కృష్ణ, సాధల్, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## అంతర్గాం మండల బిఆర్ఎస్‌కు షాక్

– **గోదావరిఖని, ప్రభాతవార్త.**

అంతర్గాం మండల బిఆర్ఎస్‌కు షాక్ తగిలింది. అంతర్గాం మండల



బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. గత ఐదు రోజులుగా రామగుండం కార్పొరేషన్‌లో నిర్వహిస్తున్న ప్రజాదీవెన యాత్రలో ఉన్న కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌ను కలిసి కాంగ్రెస్‌లో చేరారు. చేరిన వారిలో అంతర్గాం మండల బిఆర్ఎస్ నాయకులు, విలేజ్ అంతర్గాం మాజీ సర్పంచ్ యాదవ సంఘం జిల్లా నాయకులు తమనవేని కొమురయ్య యాదవ్, బ్రాహ్మణపల్లి మాజీ ఎంపిటిసి చల్లా రవీందర్ రెడ్డిలు ఉన్నారు. వీరికి కాంగ్రెస్‌జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా ప్రశ్నించే గొంతుకగా, మీ బిడ్డగా మీ ఇంటి పెద్ద కొడుకుగా నన్ను ఆశీర్వదించి, ఈ నియోజక వర్గ శాసన సభ్యులుగా గెలిపించుకోవాల్సిన బాధ్యత అంర్గాం మండలంలోని త్రపి గ్రామానికి సంబంధించిన ప్రతి బిడ్డదని అన్నారు. ఎందుకంటే మీ బిడ్డగా నన్ను ఆశీర్వదించాల్సిన అవసరం, మద్ధతు తెలియజేయాల్సిన అవసరం ఉందని అన్నారు. అదేవిధంగా స్వచ్ఛందంగా మీరు పార్టీలోకి రావడం నాకు మరింత ఉత్సాహంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి ఉరిమెట్ల రాజలింగం, కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్, సోమన్‌పల్లి మాజీ సర్పంచ్ గుంట బాపు యాదవ్, 29వ డివిజన్ కార్పొరేటర్, ఫ్లోర్ లీడర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహాంకాళి స్వామి, 44వ డివిజన్ కార్పొరేటర్ ముస్తాఫా, కాంగ్రెస్ పార్టీ సోషల్‌మీడియా రామగుండం నియోజక వర్గ ఇన్‌ఛార్జి దూళికట్ట సతీష్, అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

**మఠంపల్లి అక్టోబర్ 11 ప్రభాతవార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చ కులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా గణపతి సహస్రనామ అర్చనలు

**మేళ్ళచెరువు అక్టోబర్ 11 ప్రభాతవార్త**

స్థానిక శ్రీవిఘ్నేశ్వరస్వామి దేవాలయంలో బుధవారం సందర్భంగా ఏకాదశి కార్యక్రమాల్లో భాగంగా గణపతిస్వామివారికి సహస్రనామ అర్చనలు, పంచామృత అభిషేకములు, హారతులు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తి, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మతోపాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సిరిపురంలో మిషన్ ఇంద్రధనస్సు

**నడిగూడెం, అక్టోబర్ 11 ప్రభాతవార్త**



మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమంలో భాగంగా మండలంలోని సిరిపురం గ్రామంలో బుధవారం 5 సంవత్సరాల లోపు చిన్నారులకు గర్భిణి స్త్రీలకు వ్యాక్సిన్ పంపిణీ వేశారు. హెల్త్‌వెల్‌నెస్ సెంటర్ సూపర్‌వైజర్ విజయ్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం విజయకుమారి, ఆశవర్కర్లు ధనలక్ష్మి, ఉమ, అరుణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## గంజి యుగేందర్ సేవా దృక్పథం

**భూదాన్ పోచంపల్లి, ప్రభాతవార్త:**

పోచంపల్లి పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో గంజి యూగేందర్ సేవా దృక్పథంతో బుధవారం యశోద హాస్పిటల్ మలకపెట్ వారిచే ఉచిత హెల్త్ చెకప్ క్యాంప్‌లో గండె వైద్య నిపుణులు, ఎముకల వైద్యనిపుణులు, కంటి వైద్య నిపుణులు, జనరల్ ఫిజీషియన్, స్త్రీల వైద్యనిపుణులు, వచ్చి ఉచితంగా హెల్త్ చెకప్ చేశారు. మరియు అత్యాధునికి పరికరాలతో 2డిఇకో, ఈసీజీ, సుగర్, బీపీ మొదలగు వైద్య పరీక్షలు ఉచితంగా 531 మందికి చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య నిపుణులు డాక్టర్ కమల తేజ్, డాక్టర్ వెంకట్, డాక్టర్ నికిషా, డాక్టర్ ప్రతిభ, డాక్టర్ ఉమాదేవి, పద్మశాలి సంఘం కార్యవర్గ సభ్యులు ముషం శ్రీనివాస్, మధినాల మహేష్, బింగి భాస్కర్, చిలువెరు ఉదయ్, ఎలే శివ శంకర్, భోగ సాయి తేజ, సలహాదారులు సూరేపల్లి రమేష్, బోగ స్వామి, వనం వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.




# రైతులకు అండగా కేంద్ర ప్రభుత్వ పథకాలు

తుంగతుర్తి 11 ప్రభాతవార్త

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు రైతులకు ఎంతో మేలు చేకూరే విధంగా ఉన్నాయని బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు దాయం ఝాన్సీరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఇటు తెలంగాణలో అటు ఆంధ్రాలో రైతుల కోసం ఉపయోగపడే అనేక పథకాలు కేంద్ర ప్రభుత్వం రైతుల శ్రేయస్సు దృష్ట్యా అమలు చేస్తుందన్నారు. ఎప్పటి నుండో ఎదురుచూస్తున్న పసుపు బోర్డును రైతుల కోసం ఏర్పాటు చేసి పసుపు రైతుల ఆత్మగౌరవాన్ని పెంచిందన్నారు. ఈ పసుపు బోర్డు ఏర్పాటు వల్ల నిజామాబాద్, వరంగల్, ఆదిలాబాద్ రైతులకు ఎంతో ఉపయోగపడడంతో పాటు పసుపు ఉత్పత్తులు పెరగడానికి ఉపయోగపడుతుందన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులకు గిరిజనులకు ప్రాధాన్యత ఇచ్చిందని అందులో భాగంగానే ఒక దళిత వ్యక్తిని భారతదేశ రాష్ట్రపతిగా చేసి రెండవసారి గిరిజన మహిళను రాష్ట్రపతిగా చేసిన ఘనత బిజెపి ప్రభుత్వానికి దక్కిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల వివాదాన్ని పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వం కృష్ణ ట్రిబ్యునల్ ఏర్పాటు చేసిందన్నారు.



# విద్యార్థులకు మెరిట్ స్కాలర్‌షిప్ మెటీరీయల్ అందజేత

కొండమల్లేపల్లి 11 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు యూత్ ఫర్ సేవా సహకారంతో ఎన్ఎంఎంఎస్ మెరిట్ స్కాలర్‌షిప్ టెస్ట్ మెటీరీయల్‌ను బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ యూత్ ఫర్ సేవ్ ఆర్గనైజేషన్ వారు దేవరకొండ మరియు కల్వకుర్తి ప్రాంతాలలో 25 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ ఎన్ఎంఎంఎస్ కార్యక్రమాన్ని రెండు సంవత్సరాలుగా ముందుకు తీసుకెళ్లడం ద్వారా 90 మంది విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించారని అన్నారు. అనంతరం యూత్ ఫర్ సేవా వాలంటీర్ కొత్త అఖిల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎంహెచ్ఆర్‌డి స్కీం కింద దేశవ్యాప్తంగా 1,00,000 స్కాలర్‌షిప్‌లు అందిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదివే విద్యార్థులు మాత్రమే ఈ పరీక్ష రాయడం జరుగుతుందని తెలిపారు. మొత్తం 180 మార్కులకు ఈ పరీక్ష నిర్వహిస్తారు. పరీక్షకు మూడు గంటల సమయం మాత్రమే ఉంటుందని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు ఎన్ఎంఎంఎస్ కోఆర్డినేటర్ సైదానాయక్, లోక్య నాయక్, శ్రీనయ్య, జగదీష్, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా గడ్డం ప్రసాద్ నియామకం

గుండాల ప్రభాతవార్త:



మండలంలోని పెద్ద పడిశాల గ్రామానికి చెందిన గడ్డం ప్రసాద్ యువజన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బర్రె నరేష్ యువజన కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రటరీగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా గడ్డం ప్రసాద్ మాట్లాడుతూ.. రాష్ట్ర అధ్యక్షులు, జిల్లా అధ్యక్షులకు ముందుగా కృతజ్ఞతలు తెలిపారు. నేటి నుండి కాంగ్రెస్ పార్టీ కృషికి అందరితో కలిసి పనిచేస్తానని, జిల్లాలో భారాస పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలను ప్రజలలోకి తీసుకువెళ్తుతానని, జిల్లాలోని యూత్ సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తామని, యువతకు నిత్యం అందుబాటులో ఉండి, వారి సమస్యలపై పోరాడుతానని అన్నారు. నా నియామకానికి సహకరించిన భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య, జిల్లా అధ్యక్షులు అండెం సంజీవ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ద్యావ కృష్ణ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొలుకొండ యాదగిరి తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుల సత్యనారాయణ, మనోజ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరులో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

బొమ్మలరామారం ప్రభాతవార్త:

ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని బొమ్మలరామారం మండలం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రామిడి శ్రవణ్ ప్రసాద్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యకర్తలు సమావేశానికి తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి యనగండ్ల సుధాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి ఒక్క యువజన కాంగ్రెస్ కార్యకర్త పార్టీ గెలుపునకు కృషి చేయాలని సూచించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ చేపట్టనటువంటి 6గ్యారెంటీలను ప్రజల్లోకి తీసుకువెళ్లి కాంగ్రెస్ పార్టీ గెలుపునకు ప్రతి యువజన కాంగ్రెస్ కార్యకర్తలు వాటికి సైనికుల కృషి చేయాలని అన్నారు. సలీం, నాగార్జున, గిరి, రాజు, మహేష్, దనిసిరామ్ నాయక్, వెంకటేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా పసుల సత్యనారాయణ నియామకం

తుర్కపల్లి ప్రభాతవార్త:

యాదాద్రి భువనగిరి జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన పసుల సత్యనారాయణ యాదవ్‌ను నియమిస్తూ జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బర్రె నరేష్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నా నియమాకానికి సహకరించిన టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి, భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర యువజన అధ్యక్షులు శివసేన రెడ్డి, జిల్లా అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజవకర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటి మల్లేష్ యాదవ్, దానబోయిన నవీన్, రాజు, ఆకుల వెంకటేష్, సిద్ధులు, గాద మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం

మోటకొండూర్ ప్రభాతవార్త:

మండల కేంద్రానికి చెందని వడ్డబోయిన భాగ్యమ్మ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబానికి ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు ఎండి.బురాన్, యూత్ ప్రధాన కార్యదర్శి జివిలికపల్లి వెంకటేష్, సోషల్ మీడియా కన్వీనర్ గంధమల్ల మధు, కొల్లూరి మహేందర్, కర్రే ప్రవీణ్, సింగిరెడ్డి బాషిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## వాహనాలను తనిఖీలు చేసిన పోలీసులు

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :

ఎన్నికలు కోడ్ దృష్ట్యా మండలంలోని రాగిర్ -మోత్కూరు రోడ్డుపై స్థానిక పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా మండలంలోని కప్రాయిపల్లి గ్రామం వద్ద చెక్‌పోస్టు ఏర్పాటు చేసి వాహన తనిఖీలు నిర్వహించారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఎటువంటి ఆధారాలు లేని డబ్బులు కానీ, ఇతర వస్తువులు లభించినట్లు అయితే సీజ్ చేయనున్నట్లు ఎస్సై డి.నాగరాజు తెలిపారు. స్టేషన్ సిబ్బంది ఉన్నారు.



## కాంగ్రెస్ అభ్యర్థిదే విజయం

తిరుమలగిరి 11 ప్రభాతవార్త



రాష్ట్రంలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భారీ మెజార్టీతో విజయం సాధిస్తారని ఆ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు పేరాల వీరేష్ అన్నారు. బుధవారం తిరుమలగిరిలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గంలో పటిష్టంగా ఉందని తెలిపారు. పార్టీ టికెట్ ఎవరికి వచ్చిన భారీ మెజార్టీతో విజయం సాధిస్తామని అన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ వచ్చిన తర్వాత ప్రజలకు న్యాయం జరగలేదని అన్యాయాలు, అక్రమాలు దౌర్జన్యాలు జరుగుతున్నాయని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని, దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని చెప్పి ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన మాట తప్పాడని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అందరికి సంక్షేమ పథకాలు అందుతాయని ఎన్నికల ముందు ఇస్తున్న ఆరు గ్యారంటీ పథకాలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, మండల కార్య నిర్వహణ అధ్యక్షులు జమిలాల్, కౌన్సిలర్ భాస్కర్, మండల కాంగ్రెస్ నాయకులు రామోజీ, యశ్వంత్, రాము తదితరులు పాల్గొన్నారు.

## నేడు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం

తిరుమలగిరి 11 ప్రభాతవార్త

మండల, మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ క్యాంపు కార్యాలయం వద్ద నేడు (గురువారం) సమావేశం నిర్వహిస్తున్నామని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ హాజరవుతున్నారని బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు, మున్సిపాలిటీ చైర్మెన్, మార్కెట్ చైర్మెన్, ఎంపిపి, జడ్పిటిసి, పిఏసిఎస్ చైర్మెన్, గ్రామ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్స్, మార్కెట్ డైరెక్టర్లు, వార్డు మెంబర్స్, సింగిల్ విండో డైరెక్టర్లు, గ్రామశాఖ అధ్యక్షులు, వార్డు అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్ని సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## దేవి నవరాత్రుల గోడపత్రిక ఆవిష్కరణ

కొండమల్లేపల్లి 11 ప్రభాతవార్త

స్థానిక వాసవిమాత ఆలయంలో ఈ నెల 15 నుంచి నిర్వహించనున్న దసరా నవరాత్రి ఉత్సవాలను పట్టణ, మండల ఆర్యవైశ్య సంఘం, ఆలయ కమిటీల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు ఊరె జనార్దన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంఘం సభ్యులు సహకరించాలని కోరారు. అనంతరం ఉత్సవాలకు సంబంధించిన గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, కోశాధికారి ధనుంజయ, పిఎపల్లి మండల అధ్యక్షుడు రామయ్య, వార్డు సభ్యుడు జనార్దన్, సభ్యులు లక్ష్మయ్య, నర్సింహా, వెంకటయ్య, ధనయ్య, శేఖర్, శ్రీధర్, శ్రీనివాస్, విజయ్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# నిబంధనల మేరకు ఎన్నికల ప్రచార సామగ్రి ముద్రణ చేపట్టాలి

**- జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రచార సామగ్రి ముద్రణ నిబంధనల ప్రకారం ప్రింటింగ్ ప్రెస్ యాజమానులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ఎన్నికల కరపత్రాలు, పోస్టర్లు,ఇతర మెటీరియల్ ముద్రించినప్పుడు లేదా ప్రచారించినప్పుడు తప్పనిసరిగా ప్రింటర్, ప్రచురణ కర్త పేర్లు, చిరునామా, సెల్ ఫోన్ నెంబర్లు ప్రింట్ లైన్ యందు స్పష్టంగా సూచించాలని, ముద్రించబడిన ప్రతులను (ప్రింటడ్ మెటీరియల్ కాపీలను) 3 అదనపు ప్రింట్లతోపాటు ప్రింట్ చేసిన మూడు రోజుల్లోపు ప్రచురణ కర్త నుంచి పొందిన డిక్లరేషన్‌తో సహ కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయం నందు ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 సెక్షన్ 127 (ఎ) ప్రకారం పంపాలని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. జిల్లాలోని ప్రింటింగ్ ప్రెస్‌లు ఎన్నికల కరపత్రాలు, పోస్టర్లు, మొదలైన వాటి ముద్రణ చేపట్టే ముందు నిర్దేశించిన ప్రొఫార్మాలో సెక్షన్ 127ఎ (2) ప్రకారం ప్రచురణ కర్త నుంచి డిక్లరేషన్ పొందాలని, డిక్లరేషన్‌పై ప్రచురణ కర్త సంతకం, సూచించిన ఇద్దరు వ్యక్తులచే ధ్రువీకరించబడాలని, దీనిని జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయానికి పంపే సమయంలో ప్రింటింగ్ ప్రెస్ యాజమాని ధ్రువీకరించాలని తెలిపారు. ప్రింటర్ మెటీరియల్ డిక్లరేషన్‌తోపాటు సూచించిన ప్రొఫార్మాలో ముద్రించిన డాక్యుమెంట్ కాపీల సంఖ్య, సదరు ప్రింటింగ్ పనికి వసూలు చేసిన ధరకు సంబంధించిన సమాచారాన్ని కూడా ప్రింటర్లు మూడు రోజుల్లోపు అందించాలని, ఆ ప్రతి ముద్రించిన మూడు రోజుల్లోపు ముద్రించిన ఎన్నికల కరపత్రాలు, పోస్టర్లు మొదలైన వాటికి సంబంధించిన సమాచారాన్ని ప్రింటర్ ఒకేసారి కాకుండా విడిగా అందించాలని, ఈ ఆదేశాలు ఉల్లంగిస్తే చట్ట ప్రకారం ప్రింటింగ్ ప్రెస్ లైసెన్స్ రద్దు చేయడంతో సహ ప్రింటింగ్ ప్రెస్ యాజమానిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరికలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణ రావు సమక్షంలో పెద్దపల్లి మండలంలోని కాపులపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు బుధవారం చేరారు. పార్టీలో చేరిన సందవేని రమేష్, మ్యాదరవేని చంద్రశేఖర్, పొలవేని అజయ్, మారం రాయలింగం, పిట్టల సంతోష్, ఎస్‌కె.అఫ్జల్, జడదాసు మొండయ్య, పెండం శంకరయ్య, పిట్టల సాగర్, పిట్టల రాజయ్య, రేగుల శ్రీకాంత్, ఏళ్లంకి లక్ష్మణ్, రెగుల మారుతి, కోతి శశి కుమార్, పిట్టల మహేందర్, పిట్టల రవి తదితరులున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నివాసంలో వారికి పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణ రావు కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపునకు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎడెల్లి శంకర్, నల్లవు తిరుపతి, దేవసాని చుక్కయ్య, పిట్టల స్వామి, మేడర్వేని మల్లేష్, కేశవేని సాయి, రాజేశం, బండ శ్రీనివాస్, జెడల రాజు తదితరులున్నారు.

# దొడ్డి కొమురయ్య చిత్ర నిర్మాణంపై కరపత్రం విడుదల

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో దొడ్డి కొమురయ్య సినిమా నిర్మాణ కమిటీ పెద్దపల్లి జిల్లా చైర్మన్ ఆకుల వివేక్ పటేల్ అధ్యక్షతన మాల కుల సంఘాల నాయకుల మధ్యన దొడ్డి కొమురయ్య సినిమా నిర్మాణంపై బుధవారం కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆకుల వివేక్ పటేల్ మాట్లాడుతూ నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నేటి తరానికి తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ప్రజల భాగస్వామ్యంతో ఈ చిత్రాన్ని దర్శకుడు సేనాపతి నిర్మించడం, అందులో తనని భాగస్వామ్యం చేయడం సంతోషంగా ఉందని అన్నారు. దర్శకుడు సేనాపతి మాట్లాడుతూ ఈచిత్రాన్ని తీయడం తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు పొటాల మల్లేశం మాట్లాడుతూ ఇప్పటికైనా దొడ్డి కొమురయ్య జీవిత చరిత్రని సినిమా ద్వారా బయటి ప్రపంచానికి తెలియజేయడంతో ఎంతో సంతోషచదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు బూర్ల ధనుంజయ నేత, పద్మశాలి డెవలప్‌మెంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోమిటిపల్లి రాజేంద్ర నేత, అఖిల గాండ్ల తిలకుల జిల్లా అధ్యక్షులు సంఘం రవి కుమార్, అఖిల గాండ్ల తిలకుల యువజన సంఘం స్టేట్ ప్రెసిడెంట్ డాక్టర్ లెక్కల నగేష్, మేదరి మహేంద్ర, సంఘం జిల్లా అధ్యక్షులు పందిళ్ల శంకర్, కుమ్మరి సంఘ జిల్లా యువజన నాయకులు టికె రాజేష్, గంగపుత్ర సంఘం సలహదారులు రాచకట్ల శ్రీనివాస్, విశ్వ కర్మ సంఘం నాయకులు మియాపూర్ ఆంజనేయులు, దళిత సంఘం నాయకులు న్యాతరి శంకర్, కురుమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రె కుమారస్వామి, అఖిల గాండ్ల తిలకుల సంఘం జిల్లా యూత్ అధ్యక్షులు వెన్నంపల్లి శరత్, అఖిల గాండ్ల తిలకుల సంఘం నాయకులు జక్కం దేవేందర్ తదితరులున్నారు.

## గాయత్రిలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లిలోని గాయత్రి జూనియర్ కళాశాలలో అంతర్జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకొని, బుధవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి చైల్డ్ హెల్ప్ లైన్ కో ఆర్డినేటర్ ఉమాదేవి విద్యార్థినీలకు బాల్య వివాహాలపై, బాలికలపై వేధింపులు, చిన్న వయస్సులో ప్రేమకు ఆకిర్షతులవ్వడంపై జరుగుతున్న ప్రమాదాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ కమిటీ సభ్యులు, అధ్యాపక బృందం విద్యార్థినీలు పాల్గొన్నారు.

## ప్రత్యేక చెక్ పోస్టుల వద్ద తనిఖీలు ముమ్మరం

మల్యాల, ప్రభాత వార్త:



అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికల సంఘం నియమావళి మేరకు మల్యాల మండలంలో తనిఖీల కోసం ప్రత్యేక చెక్ పోస్టులను ఏర్పాటు చేసినట్లు మల్యాల తహశీల్దార్ మునిందర్, ఎస్ఐ తీగల అశోక్ తెలిపారు. బుధవారం మండలంలోని కరీంనగర్ – జగిత్యాల ప్రధాన మార్గంలో గల రాజారం ఎస్ఆర్ఎస్‌పి కెనాల్ వద్ద ప్రత్యేక తనిఖీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఇక్కడ ఎస్ఎస్‌టి బృందం ఆధ్వర్యంలో తనిఖీలను చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ప్రధాన మార్గంలో వెళ్ళే పలు వాహనాలను తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల గిర్దావర్ తిరుపతి పాల్గొన్నారు.

## డిటిఎఫ్ విద్యా మహాసభలను విజయవంతం చేయండి

చందుర్తి, ప్రభాతవార్త.



అక్టోబర్ 15, 16, 17 తేదీల్లో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో జరిగే డిటిఎఫ్ 5వ రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక మహాసభల పోస్టర్‌ను ఎన్గల్ జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు సునీత రాణి, డిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వంగ తిరుపతిలు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిటిఎఫ్ విద్యా మహాసభలను విజయవంతం చేయాలని అన్నారు. అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు తరలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిటిఎఫ్ రాష్ట్ర కౌన్సెలర్ గుర్రం కృష్ణా రెడ్డి, చెక్కపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు లకావత్ లాక్య, యాదగిరి గౌడ్, ఉపాధ్యాయులు కృష్ణ చైతన్య, గంగ, శ్రీలత, కవిత, శ్రీనివాస్, మల్లేశం తదితరులున్నారు.

## టెక్నిషియన్స్, ఇపి ఆపరేటర్ల సమస్యలపై నిరసన

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని అన్ని మైన్స్, డిపార్ట్‌మెంట్‌లలో టెక్నిషియన్స్, మైనింగ్ స్టాఫ్ సమస్యలపై నల్లబ్యాడ్జీలతో గురువారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా అధికారులకు టెక్నిషియన్స్, మైనింగ్ స్టాఫ్, ఇపి ఆపరేటర్ల సమస్యలపై వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఎఐటియుసి ఆర్జీ 2 ఇన్‌ఛార్జి రాజారత్నం, బ్రాంచి కార్యదర్శి జిగురు రవీందర్‌లు మాట్లాడుతూ సింగరేణి ఉత్పత్తి, ఉత్పాదకతలో అగ్రభాగాన ఉండే టెక్నిషియన్స్, మైనింగ్ స్టాఫ్, ఇపి ఆపరేటర్ల సమస్యలపై యాజమాన్యం సవతి ప్రేమను చూపిస్తుందని అన్నారు. యాజమాన్యం ఇప్పటికైనా స్పందించి టెక్నిషియన్స్‌కు, సూపర్ వైజర్స్ అండ్ మైనింగ్ స్టాఫ్, ఇపి ఆపరేటర్లకు సర్వీస్‌లో సూటబుల్ జాబ్ ఇవ్వాలని, దీన్ని వన్ టైం సెటిల్మెంట్ కింద కాకుండా లైఫ్ టైం కొనసాగించాలని, లేకపోతే ఎఐటియుసి చేసే పోరాటాలకు యాజమాన్యమే బాధ్యత వహించాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు అన్నారావు, శ్యాంసన్, సాంబ శివ రావు, ఎజ్జ రాజయ్య, తోటం సాంబ శివ రావు, ఎన్.వెంకటేశ్వర్లు, బొట్ల సంపత్, సెగ్గెం శంకర్, బొంత రాజు, పూసాల సంపత్, రాజు, సాగర్, అల్లి రమేష్, కిషోర్ బాబు, కనకయ్య, మహేందర్ తదితరులున్నారు.

## ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటి కేసు నమోదు

శంకరపట్నం, ప్రభాత వార్త:

మండల పరిధిలోని అంబాల్‌పూర్ గ్రామానికి చెందిన రజిత ఫిర్యాదు మేరకు ఎల్లస్వామి పై బుధవారం ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటి కేసు నమోదు చేసినట్లు కేశవపట్నం ఎస్ఐ పాకాల లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.... గతంలో హుజురాబాద్ కు చెందిన బాధితురాలు దగ్గర అప్పు తీసుకున్న డబ్బులు తిరిగి చెల్లించకుండా ఎల్లస్వామి ఇష్టం వచ్చినట్లు దూషించినా, నానా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని బాధితురాలు ఫిర్యాదు మేరకు ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# దోచుకోవడం... దాచుకోవడమే బిఆర్ఎస్ లక్ష్యం - ఉత్తమ్

నేరేడుచర్ల టౌన్ అక్టోబర్ 11 ప్రభాతవార్త : రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీకి దోచుకోవడం, దాచుకోవడమే పనిగా తొమ్మిదేండ్ల పాలన కొనసాగిందని నల్గొండ ఎంపి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించా రు. బుధవారం నేరేడుచర్ల మండలంలోని పలువురు ముఖ్యనేతలు కాంగ్రెస్‌పార్టీలో చేరగా కండువలు కప్పి ఆయన ఆహ్వానించారు. ఈసందర్భంగా ఎంపి మాట్లాడుతు నవంబర్‌లో ఎన్నికలు జరుగుతాయని తాను ముందే చెప్పారన్నారు. ఇదేవిధంగా గతంలో తాను చెప్పిన విధంగానే రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారం చేపట్టబోతుందన్నారు. తాను ఏజోస్యం చెప్పినా వాస్తవానికి ప్రతిరూపాలన్నారు. దేశవ్యాప్తంగా నిశ్శబ్ద విప్లవం కొనసాగుతుందని సునామీలా, తుఫాన్‌లా కాంగ్రెస్‌పార్టీ దూసుకొస్తుందన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో కేవలం మూడున్నరేండ్లలో వేలకోట్ల రూపాయల ప్రభుత్వ భూమి దోపిడికి గురైందన్నారు. పోలీసులను అ డ్డుపెట్టుకుని కాంగ్రెస్‌పార్టీ నాయకులపై అక్రమకేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. దోచుకున్న డబ్బులతో ఓట్లను కొనుగోలు చేసేందుకు సిద్ధమవుతున్నారని, డబ్బు ఇస్తే తీసుకోండి, మద్యం ఇస్తే తాగండి ఓటు మాత్రం కాంగ్రెస్‌పార్టీకే వేయాలని ఆయన కోరారు. గతంలో కాం గ్రెస్‌పార్టీని వీడిన కొణజేటి జ్యోతిబాబు, వల్లంశెట్ల కృష్ణయ్య, బాదె నాగరాజు, ఎలంచెర్వు రవీందర్‌రెడ్డి, రమావత్ కిరణ్‌నాయక్, కొణతం వెంకటరెడ్డి, కొణతం రాంనర్సింహారెడ్డి, కొణతం రాంరెడ్డిలతో పాటు మండల వ్యాప్తంగా 30కుటుంబాల వారు



కాంగ్రెస్‌పార్టీలో చేరగా కండువలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో నేరేడుచర్ల మండల పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కొణతం చినవెంకటరెడ్డి, నూకల సందీప్‌రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ కౌన్సిలర్‌లు బచ్చలకూరి ప్రకాశ్, రణపంగు నాగయ్య, బైరెడ్డి జితేందర్‌రెడ్డి, కట్టా రామారావు, పారేపల్లి సత్యనారాయణ, బెట్టెతండ సర్పంచు మాలోతు మోతీలాల్‌నాయక్ తాళ్ల సురేష్‌రెడ్డి, రమావతు పాండునాయక్, మచ్చ శ్రీను, గజ్జల కోటేశ్వరరావు, పెరుగు నాగరాజు, కట్టా జాజిరెడ్డి, గుంటూరు శ్రీనివాస్, ఇనపాల పిచ్చిరెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రూ.45 లక్షలు సీజ్ చేసిన పోలీసులు



చిలుకూరు అక్టోబర్ 11 ప్రభాతవార్త : చిలుకూరు ఎన్నికల కోడ్‌లో పోలీసులు చిలుకూరు ఆవాని బ్డార్ కార్యాలయం వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా కారులో రూ.45 లక్షలు ఉండటంతో ఆ డబ్బును పోలీసులు సీజ్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వాహనాల జాతీయ రహదారి 167పై ఆవాని బ్డార్ కార్యాలయం వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా టిఎస్ 04ఎఫ్‌జె 4625 కారు కోదాడ నుండి రాయినిగూడెం వెళుతుండగా పోలీసులు కారును తనిఖీ చేయగా ఆ కారులో రూ. 45లక్షలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. కారులో ఉన్న బ్యాంక్ ఉద్యోగి చీర్యాల సాయికుమార్‌ను విచారణ చేయగా ఆ డబ్బుకు సరైన ఆధారాలు చూపించకపోవడంతో ఆ డబ్బులను సీజ్ చేసి ఫ్లయింగ్ స్క్వాడ్ పాండుయాదవ్‌కు అప్పగించినట్లుగా ఎస్ఐ చల్లా శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. ఈ తనిఖీలో ఎంపిడివో ఈదయ్య, ఏఎస్ఐ పులి వెంకటేశ్వర్లు, ఆర్ఐ మంజుల, పోలీసులు తదితరులున్నారు.

# క్షేత్రస్థాయిలో ఎన్నికల టీములు పకడ్బందీగా విధులు నిర్వహించాలి

**జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి**

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త : క్షేత్రస్థాయిలో ఎన్నికల టీములు పకడ్బందీగా విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి ఆదేశించారు. బుధవారం ఆయన ఆత్మకూర్(ఎం) మండలం తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి దరఖాస్తుల వివరాలను పరిశీలించి, పెండింగ్ లేకుండా నిర్ణీత సమయంలోగా దరఖాస్తులను పరిష్కరించాలని ఆదేశించారు. కాప్రాయిపల్లి వద్ద స్టాటిస్టికల్ సర్వైవల్ టీమ్ పనితీరును తనిఖీ చేశారు. రాయపల్లి గ్రామంటేల 278 పోలింగ్ స్టేషన్ తనిఖీ చేసి వసతులను పరిశీలించారు. క్షేత్రస్థాయిలో టీములు పకడ్బందీగా విధులు నిర్వహించాలని, ఎన్నికల నిబంధనలను తూచ తప్పకుండా పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు ఆండాలు,



ఎండిఓ యాదగిరి, అధికారులు పాల్గొన్నారు.

# ఆలేరు యువతనే నా బలం బలగం

**-డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి**



యాదగిరిగుట్ట, ప్రభాతవార్త : ఆలేరు యువతనే నా బలం బలగం అని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం యాదగిరిగుట్టలోని ఎమ్మెల్యే నివాసం ఆలేరు నియోజకవర్గ స్థాయి యువజన విభాగం కార్యనిర్వాహక మొదటి సమావేశంలో ఆయన పాల్గొని నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు గడ్డమీది రవీందర్‌గౌడ్, టీఆర్ఎస్‌వీ జిల్లా అధ్యక్షుడు దేవరపల్లి ప్రవీన్‌రెడ్డి, టీఆర్ఎస్‌వీ నియోజకవర్గ అధ్యక్షుడు ర్యాకల రమేష్, అన్ని మండలాల అధ్యక్ష, కార్యదర్శులైన యాదగిరిగుట్ట మండల అధ్యక్షుడు ఎం.డీ.అజ్జు, గుండాల మండలం అధ్యక్షుడు అట్ల రంజిత్‌రెడ్డి, ఆత్మకూరు మండల అధ్యక్షుడు ప్రతికంఠం శంతన్‌రాజు, ఆలేరు మండల అధ్యక్షుడు అయితి క్రిష్ణ, బొమ్మలరామారం మండల అధ్యక్షుడు బీరప్ప, రాజాపేట మండల అధ్యక్షుడు పల్లె సంతోష్, మోటకొండూర్ మండల అధ్యక్షుడు క్రిష్ణం రాజు, తుర్కపల్లి మండల అధ్యక్షుడు క్రిష్ణ, యాదగిరిగుట్ట పట్టణ అధ్యక్షుడు ముక్కెర్ల సతీష్‌యాదవ్, ఆలేరు పట్టణ అధ్యక్షుడు పూల శ్రావణ్‌లు పాల్గొన్నారు.

# బాలికల హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి



**జిల్లా ప్రధాన న్యాయమూర్తి మారుతీ దేవి**



భువనగిరి ప్రభాతవార్త :అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా భువనగిరి పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో బాలికా హక్కులు రక్షణ, బాల్య వివాహాల నిషేధం, బాలికల హక్కులపై కల్పించిన జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ పథకము, బాలికా రక్షణ మొదలగు అంశాలపైన న్యాయ విజ్ఞాన సదస్సును జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె మారుతి దేవి, కార్యదర్శి భువనగిరి ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి కె మురళీమోహన్ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే మారుతి దేవి మాట్లాడుతూ..బాలికల యొక్క విద్య, వారి రక్షణ, ప్రగతి సాధికారతకు అందరూ కృషి చేయాలని, బాల్యవివాహాలను అరికట్టాలని, బాలికలు ఎటువంటి ప్రలోభాలకు లోను కాకూడదని అన్నారు. పోక్సో చట్టాలు, శిక్షలు విశదీకరించి, బాలికలచే బాల్య వివాహాలను నిషేధిస్తామని అందరిచే ప్రతిజ్ఞ చేయించారు. భువనగిరి ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి కె మురళీమోహన్ మాట్లాడుతూ..బాలిక హక్కులను కాపాడడానికి ప్రతి ఒక్కరు కూడా కృషి చేయాలని ఏదేని సమస్య ఉన్నట్లయితే న్యాయ సేవా సంస్థను ఆశ్రయించవచ్చని బాలికలుల వారికి రక్షణ అవసరమైనప్పుడు పోలీసు వారిని చైల్డ్‌లైన్ వారిని టోల్‌ఫ్రీ నెంబరుకు ఫోన్ చేసి సత్వర రక్షణ పొందాలని తెలియజేశారు. భువనగిరి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు నాగారం అంజయ్య మాట్లాడుతూ..బాలికా సంరక్షణ ధ్యేయంగా సంఘంలో ప్రతి ఒక్కరూ తల్లిదండ్రులతో పాటు కృషి చేయాలని, ఆడబిడ్డను కాపాడుకోవాలని, సంఘంలో బాలికా అనే వివక్షత చూపించకూడదని, గర్భస్థ శిశువు పిండ నిర్ధారణ పరీక్షలకు పాల్పడితే నేరమని అటువంటి చర్యలకు శిక్షలు తప్పవని తెలియజేశారు. జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్ జోసేఫ్, మండల విద్యాధికారి నాగవర్ధన్ రెడ్డిలు మరియు పాఠశాల ప్రిన్సిపాల్ నర్సింహులు బాలికలు భారత సంస్కృతికి, కుటుంబ వ్యవస్థకి, దేశం అభివృద్ధికి కీర్తి శిఖరాలని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, బాలికలు, పారా లీగల్ వాలంటీర్ కొడారి వెంకటేశం పాల్గొన్నారు. పారా లీగల్ వాలంటీర్లు ఇతర పాఠశాలలో కూడా రాంబాయి, మల్లేశం, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# మీడియా సెంటర్,కంట్రోల్ రూంను ప్రారంభించిన జిల్లా కలెక్టర్

**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ**

జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో భారత ఎన్నికల సంఘం రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన సందర్భంగా బుధవారం మీడియా సెంటర్‌ను,మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్‌సెల్‌ను జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వి.కర్ణన్ ప్రారంభించారు.మీడియా సెంటర్ ద్వారా ఎన్నికల సమాచారం మీడియాకు చేరవేయడానికి మీడియాసెంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.మీడియా కవరేజ్‌లో భాగంగా సంబంధిత అధికారులు మీడియా ప్రతినిధులతో సమన్వయం చేసుకొని రోజువారి సమాచారాన్ని అందజేస్తారన్నారు. ఎన్నికల సంబంధిత ప్రకటనలు,ప్రచారాలపై మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ గట్టి నిఘా పెట్టాలన్నారు.ప్రకటన ప్రచారానికి ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియాలలో ఖర్చు విషయంపై రేట్‌కార్డ్‌ను పొంది ఆ ప్రకారం ఎప్పటి కప్పుడు సంబంధితపార్టీ,అభ్యర్థుల ఖర్చులో పొందుపరిచే విధంగా వ్యయ పరిశీలకునికి సమర్పించాలన్నారు. ఎన్నికల విధులు అత్యంత కీలకమయినవి,సమర్ధవంతంగా నిర్వర్తించాలన్నారు.తొలుత జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్నికల జిల్లా కంట్రోల్ రూంను కలెక్టర్ ప్రారంభించారు.ఎన్నికల సంబంధించి టోల్‌ఫ్రీ నంబర్ 1950,కాల్‌సెంటర్ 18004251442 ఏర్పాటు చేసినట్లు తెలిపారు.జిల్లాలో ఎన్నికల నిర్వహణ, ఫిర్యాదులకు సంబంధించి ఈ కాల్ సెంటర్ పనిచేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో పరిశ్రమల కేంద్రం జిల్లా మేనేజర్ కోటేశ్వరరావు,జిల్లా పౌర సంబంధాల అధికారి పి. శ్రీనివాస్,డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేటిక్ ఆఫీసర్ గణపతి, కలెక్టరేట్ ఏఓ మోతీలాల్, తదితరులు పాల్గొన్నారు.

